f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
23-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 260
పేజీలు : 9

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, శనివారం, తిథి : అష్టమి మ.12.18 వరకు, నక్షత్రం: మూల, మ:02.56 వరకు, వర్జ్యం: తె.12.02-01.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.32 వరకు, రాహుకాలం: ఉ.09.08-10.38 వరకు



## మేలుకో మిత్రమా..

విక్రమ్ ల్యాండర్‌తో కమ్యూనికేషన్‌కు ఇస్రో ప్రయత్నం

ఇంకా ఎలాంటి సంకేతాలు రావడం లేదు : ఇస్రో

2



## మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయొచ్చు..!

ఇది సంక్లిష్టమైన విషయం కాదు

బిల్లు అమలుకు ఇంకా పదేళ్లు పట్టొచ్చు..!

జనగణన, డీలిమిటేషన్‌తో ముడి పెట్టింది

ఇది అమలవుతుందో లేదో ఎవరికీ తెలియదు

రాహుల్ గాంధీ

8



## పొత్తు కుదిరింది..

ఎన్డీయే కూటమిలో జేడీఎస్..

జేడీఎస్ ఎన్డీయేలో భాగస్వామి కావాలి

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ!

అమిత్ షా, జేపీ నడ్డాలతో కుమారస్వామి భేటీ

'న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా' విజన్‌ను మరింత బలోపేతం చేస్తుంది

8



## ఉదయనిధికి సుప్రీం షాక్

సనాతన ధర్మంపై వ్యాఖ్యలు..

ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం నోటీసులు

8

## మహా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి

శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు

8

### మంచిమాట

వాళ్లేమనుకుంటారో,
వీళ్ళేమనుకుంటారో,
అనుకుంటూ పోతే సగం
జీవితం అయిపోతుంది. అసలు
నువ్వేమనుకుంటున్నావో అది
నువ్వు మొదలు పెట్టు కనీసం
ఎదో ఒక్కటన్నా అవుతుంది.

శుభోదయం



# సభా సమరం

## నినాదాలతో హోరెత్తించిన టీడీపీ సభ్యులు

అసెంబ్లీ రెండో రోజు... అదే తీరు..

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ సభ్యులు పోడియం వద్ద ఆందోళన

స్కిల్ డెవలప్‌మెంట్‌పై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ

స్పీకర్ తీరుకు నిరసనగా టీడీపీ సభ్యుల బహిష్కరణ

చర్చకు టీడీపీ సిద్ధంగా లేదన్న మంత్రి బొత్స

చంద్రబాబు విజనరీ కాదు.. ప్రిజినరీ

పక్కా ప్లాన్ ప్రకారమే స్కామ్ జరిగింది: కన్నబాబు



**అమరావతి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):**

స్కిల్ డెవలప్‌మెంట్‌పై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చను చేపట్టారు. చర్చను బహిష్కరించిన టీడీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. రెండోరోజు శుక్రవారం సభలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ సభ్యులు పోడియం వద్ద ఆందోళన చేశారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమమని నినాదాలు ఇచ్చారు. ఈ సమయంలో ప్రతిపక్ష టీడీపీ ఒక పథకం ప్రకారం అసెంబ్లీ సభ సమయాన్ని వృథా చేస్తుందని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ చర్చలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడ్డ చంద్రబాబుపై కేసును ఉపసంహరణ కోసం టీడీపీ నేతలు అసెంబ్లీ సెషన్స్‌లో రచ్చ చేస్తున్నారు. రెండు రోజులుగా సభలో టీడీపీ అసభ్యంగా ప్రవర్తించింది. చర్చకు

..మిగతా 2లో



# ఇది సాధారణ చట్టం కాదు..

ప్రజలు బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది

మెజారిటీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి

మహిళా బిల్లే ఇందుకు సాక్ష్యం

నూతన ప్రజాస్వామ్య నిబద్ధతకు నిదర్శనమిది

బిల్లు ధన్యవాద సభలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇది సాధారణ చట్టం కాదని.. నవ భారత నిర్మాణ ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కేంద్రంలో సంపూర్ణ మెజారిటీతో కూడిన బలమైన ప్రభుత్వం ఉండడం వల్లనే దాదాపు 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లు ఆమోదం పొందిందన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో శుక్రవారం 'బిజెపి మహిళా మోర్చా' సత్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మహిళా నేతలకు వినమ్ర పూర్వకంగా నమస్కరించారు. మహిళలకు రిజర్వేషన్ల ఈ అంశం దాదాపు మూడు దశాబ్దాలుగా నానుతూ వచ్చింది. గత పాలకులకు

..మిగతా 8లో

# శాసన సభను టీడీపీ బహిష్కరిస్తోంది



స్పీకర్ తీరు అప్రజాస్వామికంగా ఉంది

సభాపతి పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

సభలో ప్రతిపక్షానికి కనీస గౌరవం ఇవ్వడం లేదు

సభను వైసీపీ కార్యాలయంగా మార్చారు

నేటి నుంచి శాసనసభ, మండలికి హాజరుకాబోం

టీడీపీ అధ్యక్షుడు అచ్చన్నాయుడు వెల్లడి

వివరాలు.. 2లో

# వైభవంగా గరుడసేవ



2



# సీఐడీ కస్టడీకి చంద్రబాబు

## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ ఈ నెల 24 వరకు పొడిగింపు

రెండు రోజులు సీఐడీ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి

నేడు రాజమండ్రికి వెళ్లనున్న సీఐడీ బృందం

సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న చంద్రబాబు తరపు న్యాయవాదులు

**విజయవాడ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈనెల 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు వెల్ల డించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి చంద్రబాబును తన అభిప్రాయాన్ని కోరారు. దీంతో చంద్రబాబు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జైలులో తనను ఏంతో మానసిక క్షోభకు గురి చేస్తున్నారని న్యాయమూర్తితో చంద్రబాబు అన్నారు. తన హక్కులు కాపాడాలని, న్యాయాన్ని రక్షించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయి రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబును పోలీసులు ఏసీబీ కోర్టులో వర్చువల్‌గా హాజరు పరిచారు. రిమాండ్ సమయం నేటితో ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తీసుకొచ్చారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం తనదని, నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారని చెప్పారు. తన తప్పు ఉంటే విచారణ చేసి అరెస్టు చేయాల్సిందన్నారు. తాను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తుందని, అన్యాయంగా అరెస్టు చేశారని చెప్పారు. ఈ వయసులో తనకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారని, తన మీద ఉన్నవన్నీ ఆరోపణలు మాత్రమేనని, నిర్ధారణ కాలేదని స్పష్టం చేశారు. ఇదే నాబాధ, ఆవేదన, ఆక్రందన అని అన్నారు. తన హక్కులను రక్షించాలని, న్యాయాన్ని కాపాడాలని జడ్జిని కోరారు.

**రెండు రోజులు సీఐడీ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి**

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబును రెండు రోజుల పాటు సిఐడి కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతిని ఇచ్చింది. అయితే

..మిగతా 2లో

## ప్రజల డబ్బులు దోచుకుని ప్రజలకే ఉచితాలు



2

ప్రభుత్వానికి సమర్థనీయం కాదు

మద్యం అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతాం

నగదు లావాదేవీల్లో అక్రమాలు వెలుగు చూశాయి

అక్రమ మద్యం ద్వారా జేబులు నింపుకుంటున్న వైసీపీ నాయకులు

బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి



## తిరువీధుల్లో టీటీడీ ఛైర్మన్ తనిఖీలు

అధికారులు భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు

టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి

2

## భారత్-కెనడాల మధ్య ఉద్రిక్తతలు..

విమాన టికెట్ ధరలకు రెక్కలు

8




2

## చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి

సీఎం జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలనే అజెండాతోనే సభకు

అసెంబ్లీకి రెండో రోజూ పాదయాత్రగా వెళ్లిన టీడీపీ ఎమ్మెల్యేలు



# సభా సమరం

(మొదటిపేజీ తరువాయి)

రమ్మంటే ఎందుకు టీడీపీ రావటం లేదో సమాధానం చెప్పాలి.స్కిల్ స్కామ్‌లో వాస్తవాలు తెలుసు కాబట్టే టీడీపీ నేతలు పారిపోతున్నారు. స్కిల్ స్కామ్‌లో ఎంత అవినీతి జరిగింది ఎలాగో మేం సభలో చెప్పాం.. టీడీపీ ఏం చెప్తుందో సభలో చెప్పొచ్చుగా.. చర్చల్లో పాల్గొంటే దొరికిపోతామని టీడీపీ భయపడుతోంది. తప్పు చేశారు కాబట్టే హైకోర్ట్ క్వాష్ పిటిషన్ కొట్టేసింది. సీమెన్స్ ఒప్పందం ప్రకారం నిధులు ఏమయ్యాయో టీడీపీ సమాధానం చెప్పాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో స్కిల్ స్కామ్‌పై చర్చ సందర్భంగా మాజీమంత్రి కన్నబాబు టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. చంద్రబాబు కుదుర్చుకుంది చీకటి ఒప్పందమే అని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో అప్రూవ్ చేసింది ఒకటిని, ఒప్పందం చేసుకుంది మరొకటి అని వివరించారు. కరెంట్ పోతే చీకట్లో సంతకాలు పెట్టామనడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పక్కా ప్లాన్ ప్రకారమే స్కిల్ స్కామ్ జరిగిందని చెప్పారు. అలాగే సెక్రటేరియట్‌లో నోట్ ఫైళ్లు మొత్తం మాయం చేశారని ఆరోపించారు. అప్పటి కేబినెట్‌నే చంద్రబాబు తప్పుదారి పట్టించారని ఫైర్ అయ్యారు. యువతకు శిక్షణ పేరుతో దోచుకున్నారని.. విజనరీ అనే చెప్పుకునే చంద్రబాబు, ఇప్పుడు ప్రిజనరీగా మారారని మండిపడ్డారు. మొత్తం 17 మంది వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు రికార్డు చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఇప్పటి వరకు 10 మందిని అరెస్టు చేశారని కన్నబాబు తెలిపారు. ఏడుగురు నిందితులు బెయిల్‌పై బయటకొచ్చారని వివరించారు. బెయిల్ మీద వచ్చిన సుమన్ బోస్‌కు చంద్రబాబు మద్దతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు అవినీతిని ఐటీ బట్ట బయలు చేసిందన్నారు. ఎన్టీఆర్ అంత గొప్ప నాయకుడిలా చంద్రబాబు ఫోజులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టారని.. చంద్రబాబు ఆదేశాల మేరకు స్కిల్ నిధులను విడుదల చేశారని తెలిపారు. స్కిల్ స్కామ్ నిధులు నేరుగా తన ఖాతాలోకే వస్తాయి కాబట్టి.. దానిపై చంద్రబాబుకు అంత ప్రేమ అంటూ వ్యాఖ్యానించారు. టన్నులు అంటే బరువు కాదు.. కోట్లు అనే అర్థం వచ్చేలా కోడ్ లాంగ్వేజ్ పెట్టుకున్నారని, ఒకే రోజు.. ఒకే విధంగా రూ.371 కోట్లు రిలీజ్ చేశారని కన్నబాబు వివరించారు. అలాగే బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించడంలో యోగేష్ గుప్తా దిట్ట అని తెలిపారు. వాదనలు విన్న తర్వాతే చంద్రబాబుకు కోర్టు రిమాండ్ విధించిందని వివరించారు. డొల్ల కంపెనీలు పెట్టి చంద్రబాబు అడ్డంగా దోచుకున్నారని కన్నబాబు ఆరోపించారు. ఏ మొహం పెట్టుకుని నీతి పాలన చేశామని చెప్పుకుంటున్నారంటూ ఫైర్ అయ్యారు. డబ్బులను రకరకాల అకౌంట్‌లలోకి మళ్లించారని తెలిపారు. అలాగే రూ. 371 కోట్ల స్కామ్ జరిగితే అది పెద్ద స్కామా అంటూ యెల్లో మీడియా సిగ్గు లేకుండా కథనాలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కానుకలోనూ అవినీతి చేశారని, బాబు హయాంలో బెల్లం స్కామ్ కూడా జరిగిందిని చెప్పుకొచ్చారు. ఓటుకు నోటు కేసులోనూ అడ్డంగా దొరికిన చంద్రబాబు చేసిన నేరాలకు జైల్లో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని సూచించారు. ప్రత్యేక హోదా అక్కర్లేదని స్వీట్లు చంద్రబాబు పంచారని విమర్శించారు. యెల్లో మీడియా చూపిస్తున్నది అంతా అసత్యాలేనని.. ఎంతోమంది సీజేలను చూసి ఇప్పుడు రాజమండ్రి జైలులో ఊచలు లెక్క పెడుతున్నాడని కామెంట్లు చేశారు.

## శాసన సభను టీడీపీ బహిష్కరిస్తోంది

అమరావతి,సెప్టెంబర్ 22 (మనం న్యూస్): స్పీకర్ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను బహిష్కరించాలని టీడీపీ నిర్ణయించింది. నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తు స్పీకర్ అనురిస్తున్న వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. సభలో సరైన గౌరవం లేకపోవడంతోపాటు మాట్లాడేందుకు అవకాశం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. అందుకే సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. అధికారంపక్షం, స్పీకర్ తీరుకు నిరసనగా సమావేశాలు బహిష్కరించాలని నిర్ణయించినట్టు తెలిపారు. శనివారం నుంచి శాసనసభ, మండలికి హాజరుకాబోమని అచ్చెన్నాయుడు ప్రకటించారు. శాసనసభను వైసీపీ కార్యాలయంలా మర్చేశారని ఆరోపించారు. సభలో సభ్యుల హక్కులకు భంగం కలిగించారని ధ్వజమెత్తారు. స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. స్పీకర్ స్థానంలో ఉన్నప్పుడు అందరనీ సమానంగా చూడాలని కానీ తమకు యూజ్‌లెస్‌ఫెలోస్ అంటూ తిట్టడం ఎంత వరకు కరెక్టని ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబుపై కేసులు ఎత్తివేసి క్షమాపణ చెబితే ప్రత్యేక సమావేశాలు పెట్టి అవినీతిపై చర్చిద్దామని సవాల్ చేశారు అచ్చెన్న. బాబును అసెంబ్లీకి తీసుకొచ్చి చర్చించడానికి సిద్ధమని అన్నారు. హైకోర్టు తీర్పుతో ఎక్కడా చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని చెప్పలేదని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ సమయంలో జోక్యం చేసుకోలేమని మాత్రమే హైకోర్టు చెప్పింది. న్యాయస్థానాల మీద మాకు గౌరవం ఉంది. క్షేత్ర స్థాయిలో చంద్రబాబుకు మద్దతుగా ఉద్యమాలు కొనసాగిస్తాం. గ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమం ద్వారా ప్రతి గడపకూ వెళ్తాం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్ష సైతం కొనసాగిస్తాం. చంద్రబాబు అక్రమ అరెస్టుని క్షేత్రస్థాయిలోకి తీసుకుని వెళ్తాం. టీడీపీ ఎన్నో సంక్షేమాలను ఎదుర్కొంది ఈ సంక్షోభాలు అంత కష్టమైంది ఏం కాదు. టీడీపీకి బలం కార్యకర్తలే. ఎక్కడ కూడా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోలేదు. హైకోర్టు తీర్పుపై న్యాయనిపుణులతో చర్చిస్తున్నాం. ఎలా ముందుకెళ్లాలని దానిపై అడ్వకెట్లతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. అరెస్ట్ చేసిన రోజు 9 గంటల పాటు విచారణ జరిపారు. కస్టడీకి ఇచ్చినా కొత్తగా ఏం సమాచారం ఉంటుంది? సీఐడీ కస్టడీ కేవలం చంద్రబాబును ఇబ్బందులు పెట్టడానికే తీసుకుంటున్నారు' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# సీఐడీ కస్టడీకి చంద్రబాబు



(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబును ఎక్కడ విచారిస్తారని ఏసీబీ న్యాయమూర్తి సిఐడిని ప్రశ్నించింది. జైల్లో విచారిస్తారా? తటస్థ ప్రదేశంలో విచారిస్తారా? అని జడ్జి ప్రశ్నించారు. విచారణ సమయంలో ఒకరు లేదా ఇద్దరు లాయర్లకు కూడ అనుమతి ఇచ్చింది.ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి సాయంత్రం ఐదు గంటలలోపుగానే చంద్రబాబును ప్రశ్నించాలని ఆదేశించింది. మరో వైపు విచారణ సమయంలో తీసిన వీడియోలు బయటకు రాకుండా చూడాలని ఆదేశం చింది. విచారణ జరిపే అధికారుల పేర్లను కూడ ఇవ్వాలని న్యాయమూర్తి సిఐడిని కోరారు. మరో వైపు బెయిల్ పిటిష్న వాదనలు వినిపిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తిని చంద్రబాబు కోరారు. అయితే కస్టడీ పిటిషన్‌పై విచారణ సమయంలో బెయిల్ పిటిష్న వాదనలు వినపడం సరైంది కాదని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఈ పిటిషన్‌పై శనివారం వాదనలను వినిపిస్తామని చంద్రబాబు న్యాయవాదులు చెప్పారు. అయితే శనివారం వాదనలను వినడానికి ఏసీబీ కోర్టు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో సోమవారం ఏసీబీ కోర్టులో చంద్రబాబు బెయిల్ పిటిషన్లపై వాదనలు జరిగే అవకాశం ఉంది.

### క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించినతెలంగాణ స్పీకర్ పోచారం**



టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు అరెస్టును ఆయన ఖం డించారు. ఈ అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని, రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయకూడదని సూచించారు. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని గుర్తించాలన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టైన టిడిపి అధినేత చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ప్రధానంగా క్వాష్ పిటిషన్‌లో రెండు అభ్యర్థనలు చేశారు. ఒకటి కింది కోర్టు ఇచ్చిన అరెస్టు, రిమాండ్‌ను సస్పెండ్ చేయాలని, అదే విధంగా సిఐడి నమోదు చేసిన కేసును కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ జరిపిన తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం తాజాగా తీర్పు వెలువరించింది. 17ఎ సెక్షన్ పాటించలేదని, తనపై పెట్టిన 409 సెక్షన్ చెల్లదని చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్దార్థ లూథ్రా బలంగా వాదనలు వినిపించారు. ఈ కేసులో సిఐడి సరైన దర్యాప్తు చేయలేదని, ఆధారాలు లేవని కోర్టుకు పేర్కొన్నారు. మరోవైపు సిఐడి తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ముకల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కేసులో ఇంకా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాల్సి ఉందన్నారు. దీంతో ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చంద్రబాబు వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కొన్ని అంశాలను ప్రస్తావించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 140మంది సాక్షులను విచారించారని, 4 వేల కాపీలను అందజేశారని వెల్లడించారు. ఈ సమయంలో పోలీసుల విచారణలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు. ఈ దశలో క్వాష్ పిటిషన్ పై నిర్ణయం తీసుకోలేమని తెలిపారు. ఈ సందర్భంగా నీహారిక వర్సెస్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను న్యాయమూర్తి ఉదహరించారు.

**సిద్ధార్థ లూథ్రా మరో ఆసక్తికర ట్వీట్!**



'ప్రతి రాత్రి తర్వాత తెల్లవారుతుంది, కొత్త రోజు వెలుగునిస్తుంది, రాత్రి తర్వాత మీ తెల్లవారుజాము ఉదయం మన జీవితాల్లో వెలుగు నిస్తుంద'ని సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సిద్దార్థ లూథ్రా ట్వీట్ చేశారు. చంద్రబాబు తరపునన ఏసీబీ కోర్టుతో పాటు హైకోర్టులోనూ వాదిస్తున్నారు. క్వాష్ పిటిష్న విచారణకు హరీష్ సాల్వే కూడా వచ్చారు. అయితే చంద్రబాబుకు ఊరట లభించకపోవడంతో సిద్దార్థ లూథ్రా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది. క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నారు. అందుకే తదుపరి ప్రయత్నాల్లో న్యాయం లభిస్తుందని ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా భావిస్తున్నారు.

### సుప్రీంను ఆశ్రయించనున్న చంద్రబాబు తరపు న్యాయవాదులు

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సుప్రీంకోర్టును చంద్రబాబు తరపు న్యాయవాదులు ఆశ్రయించనున్నారు చంద్రబాబు తరపు న్యాయవాదులు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఎపి హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఏపీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో లోకేష్, టిడిపి ముఖ్య నేతలు లాయర్లతో సమావేశమై చర్చించారు. ఈ విషయమై సుప్రీం కోర్టులో చంద్రబాబు లాయర్లు స్పెషల్ లీవ్ పిటిషన్ ను దాఖలు చేసే అవకాశం ఉంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఫైబర్ గ్రిడ్ కేసులలో పీటీ వారంట్ లు కూడ కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నాయి. చంద్రబాబుపై దాఖలైన కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

### నేడు రాజమండ్రికి వెళ్లనున్న సిఐడి బృందం

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్ట్ అయి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో వున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును విచారించేందుకు శనివారం సిఐడి బృందం రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లనుంది. ఏసీబీ కోర్టు సూచించిన నిబంధనల మేరకు సిఐడి అధికారులు విచారణ జరపనున్నారు.

# వైభవంగా గరుడసేవ

- గరుడ వాహనంపై మలయప్పస్వామి..
- భక్త జనసంద్రంగా తిరుమల



తిరుమల, సెప్టెంబర్ 22, (మనం న్యూస్): కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శుక్రవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

**గరుడ వాహనం-సర్వపాప ప్రాయశ్చిత్తం..**

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, సుబ్బరాజు, తిప్పేస్వామి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి, జేఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొడకొట్టిన బాలయ్య తోకముడిచి పారిపోయాడు

- కోర్టుకు వెళ్లి ఇలాగే తొడగొట్టగలవా బాలయ్యా
- బావ తప్పులను ఒప్పులని ఎలా వాదిస్తావు
- మీడియా ముందు మంత్రి రోజా ఘాటు విమర్శలు



అమరావతి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): తొడకొట్టిన బాలయ్య తోకముడిచి పారిపోయాడని ఏపీ పర్యటక శాఖ మంత్రి రోజా ఎద్దేవా చేశారు. రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలను పరిశీలిస్తే టీడీపీ చర్చ కోసం వచ్చిందా అని అడిగారు. ఈ విషయం ప్రజలకు అర్థమై ఉంటుందని అన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాంలో రూ.371 కోట్ల అవినీతి చేశారని.. మంతంరి రోజా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో అన్నారు. నిన్న తొడకొట్టిన బాలకృష్ణ ఈ రోజు స్కిల్ స్కాంపై చర్చించకుండా తోకముడిచి ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. మీ బావ తుప్పు కాదు నిప్పు అని చెప్పడానికి నీ మనస్సాక్షి ఒప్పుకోలేదా? అని మాట్లాడారు. ' అసెంబ్లీకి వచ్చి ఏం మాట్లాడాలో తెలియక బాబుపై కేసు కొట్టేయాలి అంటూ ప్లకార్డులు పట్టుకుని అరిచాడు. చంద్రబాబు సీటు మీద మనసు పడ్డాడో ఏమో ఆ సీటెక్కి కూర్చోలేక, నిల్చోలేక చిల్లర చేష్టలు చేశాడు. బయట నుంచి కొనుక్కొచ్చిన విజిల్స్ వేస్తూ చిల్లర చేష్టలు చేశారు. హైకోర్టు కూడా క్వాష్ పిటిషన్‌ను కొట్టేసింది. ఇప్పుడేమంటావ్ బాలకృష్ణ? నీకు దమ్ము ధైర్యం ఉంటే బాబుపై కేసులు ఎత్తివేయమని కోర్టులోనూ ఇలాగే తొడకొట్టి, విజిల్స్ వేయండి. అప్పుడు తెలుస్తుందని మంత్రి రోజా అన్నారు. అబద్దాన్ని పదిసార్లు చెప్తే జనం నిజమని నమ్ముతారని టీడీపీ భ్రమల్లో బతుకుతోంది. దానిలో భాగంగానే చంద్రబాబు దేవుడంటూ కలరింగ్ ఇస్తున్నారు. ఆయన వారికి జాతి పిత కాబట్టి ఆ జాతివారికి బాధ ఉంటుందేమో కానీ, ప్రజలకు మాత్రం ఎవరికీ బాధ లేదు. ప్రజాధనాన్ని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని చంద్రబాబు దోచుకున్నాడు. పేద పిల్లలకు సంబంధించిన స్కిల్ డెవలెప్‌మెంట్‌ను తన దోపిడీకి ఉపయోగించుకున్నాడని యువత ఆగ్రహంతో ఉన్నారు. ప్రజల సొమ్ము దోచుకున్న దొంగ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. రాష్ట్రం విడిపోయింది, రాష్ట్రం కష్టాల్లో, నష్టాల్లో ఉందని అబద్దాలు చెప్పి తాను మాత్రం దోచుకుని పక్క రాష్ట్రంలో ప్యాలెస్ కట్టుకున్నారు. అలా దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజలకు అందిస్తాను నన్ను క్షమించండి అని ప్రజల కాళ్లావేళ్లా పడి చంద్రబాబు క్షమాపణలు కోరాలన్నారు. నిన్ననే స్కిల్‌పై చర్చకు వాయిదా తీర్మానం ఇచ్చి.. ఈ రోజు చర్చ జరుగుతుంటే ఎందుకు పారిపోయారు? హంగామా చేసి సస్పెండ్ అయ్యి బయటకు వెళ్లి తమ గొంతు నొక్కాశారు అని చెప్పాలని ప్రయత్నం చేశారు. కానీ అసెంబ్లీలో స్కిల్ స్కాంపై చర్చ పెట్టగానే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు. నేను టీడీపీ వారిని సూటిగా అడుగుతున్నాను. మీకు మాట్లాడే దమ్ము ధైర్యం లేదా? లేక ఆ స్కాంలో మీకు కూడా వాటాలున్నాయా? బాలకృష్ణ సినిమాల్లోనే డైలాగులు చెప్తాడా.. అసెంబ్లీలో చెప్పడం రాదా? స్కాం నిజమా కాదా అని చెప్పే అవకాశం వచ్చినప్పుడు బాలకృష్ణ చర్చించకుండా పారిపోయాడు అంటే అర్థం ఏమిటి? ప్రభుత్వం వద్ద ఆధారాలే లేవు.. స్కాం జరగలేదు అన్న పెద్ద మనుషులు ఈ రోజు ఎందుకు పారిపోయారు. అనుభవం ఉంది కదా అని ఈ తెలుగు దొంగల పార్టీకి అధికారం ఇస్తే ఎలా దోచుకున్నారో చూసి ప్రజలు విస్తుపోతున్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను చూసి ప్రజలు ఎవరూ పాపం అని అనడం లేదు. చంద్రబాబు పాపాలు పండిపోయాయి..అని అంటున్నారు. ఇక బాబు తప్పించుకునే పరిస్థితి లేదు. ఇక మీదట జగన్ గారిని అనవసరంగా ఎవరైనా మాట్లాడితే వదిలిపెట్టేది లేదు' అని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మేలుకో మిత్రమా..

బెంగళూరు, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు పూర్తయిన తరువాత చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ నిద్రాణ స్థితిలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటిని తిరిగి పనిచేయించడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నా ఇంకా ఎలాంటి సంకేతాలు రావడం లేదు. అయితే వాటితో సంబంధాలను తిరిగి పునరుద్ధరించుకోడానికి ప్రయత్నాలు సాగుతాయని ఇస్రో శుక్రవారం తెలియజేసింది. వాస్తవానికి చంద్రయాన్ 3 ప్రయోగం లోని ల్యాండర్, రోవర్లు 14 రోజులే పనిచేస్తాయి. భూమిపై 14 రోజులంటే జాబిలిపై ఒక పగలుకు సమానం. ఆ తర్వాత సూర్యాస్తమయం కావడంతో రోవర్ ఈ నెల 2న, ల్యాండర్ 4 న నిద్రాణ స్థితిలోకి శాస్త్రవేత్తలు పంపారు. చంద్రునిపై రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు మైనస్ 120 నుంచి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్కు పడిపోతాయి. అంతటి శీతల పరిస్థితుల్లో రోవర్, ల్యాండర్లు పనిచేసే అవకాశాలు తక్కువగా ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం రోవర్, ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద ఉన్నాయి. అక్కడ ఇప్పుడు సెప్టెంబర్ 20 నుంచి తిరిగి సూర్యోదయం ప్రారంభమైంది. సెప్టెంబర్ 22 నుంచి సోలార్ ప్యానెళ్లు, ఇతర పరికరాలు పూర్తిగా చార్జి అవుతాయి కాబట్టి పనిచేస్తాయన్న ఆశ కలుగుతోందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నిలేష్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వాటిని తిరిగి చైతన్యపర్చి ప్రయోగాలు చేయించాలన్న ప్రయత్నంలో ఇస్రో ఉంది.

## చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి

అమరావతి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రెండో రోజూ అసెంబ్లీకి పాదయాత్రగా వెళ్లారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ నిరసన తెలుపుతూ తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నుంచి అసెంబ్లీ వరకు నడిచివెళ్లారు. అసెంబ్లీ సమావేశాల రెండోరోజు చంద్రబాబు అరెస్టు అక్రమం అనే అంశంపై పట్టుబడతామని తెలుగుదేశం స్పష్టం చేసింది. అధికారపక్షం ఎంత దుందుడుకుగా వ్యవహరించినా వెనక్కి తగ్గకూడదని.. శాసనమండలిలోనూ ఇలాగే వ్యవహరిస్తామని తెదేపా నేతలు వెల్లడించారు. స్కిల్ డెవల్మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను ప్రభుత్వానికి స్పీకర్ అనుమతిస్తే తమకూ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయాలని నిర్ణయించారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని.. సీఎం జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలనే అజెండాతోనే సభకు వెళ్లారు. స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని సభలో లేవనెత్తాలని తెదేపా శాసనసభాపక్షం నిర్ణయించింది.

## ప్రజల డబ్బులు దోచుకుని ప్రజలకే ఉచితాలు

విజయవాడ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): రాష్ట్రంలో మద్యం అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన నరేంద్రమోడీ ఫొటో ఎగ్జిబిషన్‌ను పురంధేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడు తూ.. అక్రమ మద్యం ద్వారా వైసీపీ నాయకులు జేబులు నింపుకొం టున్నారని ఆరోపించారు. నరసాపురంలో గురువారం మద్యం దుకాణాన్ని తనిఖీ చేసినప్పుడు నగదు లావాదేవీల్లో అక్రమాలు వెలుగు చూశాయన్నారు. మధ్యాహ్నం సమయానికి రూ.లక్షల వరకు విక్రయాలు జరిగితే అందులో డిజిటల్ చెల్లింపులు జరిపింది కేవలం రూ.700 మాత్రమేనన్న విషయం బయటపడిందన్నారు. ప్రతి రోజు మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనధికారికంగా వైకాపా నాయకుల జేబుల్లోకి భారీ మొత్తాలు వెళ్తున్నాయనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజల జేబుల నుంచి డబ్బులు దోచుకుని ఉచితాలు ఇస్తున్నామనే దిశగా మాట్లాడటం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్థనీయం కాదన్నారు.

## తిరువీధుల్లో టీటీడీ ఛైర్మన్ తనిఖీలు



తిరుమల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్): తిరుమల తిరువీధుల్లో టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి తనిఖీలు నిర్వహించారు. వేచి ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఆహారం, పాలు, కాఫీ, టీ, తాగునీరు అందుతున్నాయా లేదా..? అని గ్యాలరీల్లోని భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కాసేపు ముచ్చటించారు. గ్యాలరీలో వేచి ఉండే ప్రతి భక్తుడికి గరుడ వాహనంపై ఉన్న మలప్ప స్వామి వారి దర్శనం చేయిస్తామని ఈ సందర్భంగా ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి అన్నారు. గ్యాలరీల్లో లక్షలాదిమంది భక్తులు ఎదురుచూస్తున్నప్పటికీ వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు లాంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. 'నేను చాలామందితో మాట్లాడాను. అందరు కూడా టీటీడీ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు' అని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 22, మనం న్యూస్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఐసిడిఎస్ చిన్నగొట్టిగల్లు మండల సూపర్వైజర్ అనితా వాణి అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు పంచాయతీలోని రాజువారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను సూపర్వైజర్ అనితా వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వల్ల అనీమియా వంటి రక్తహీనత బారినపడిన అనేక మంది గర్భిణీ స్త్రీలు, ప్రసవ సమయంలో తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆమె తమ ఆందోళనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం మహిళలకు ఒక అమృతం వంటిదన్నారు. పేద మహిళలల్లో ఉన్న గర్భిణిలు, బాలింతలు నేడు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారంటే రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టికాహారంతోనే సాధ్యమైందన్నారు. చిక్కీలు, పాలు, గుడ్డు, పప్పు ధాన్యాలు వంటి వగైరా పదార్థాలతో ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోగలుగుతున్నారని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఏ.నరసమ్మ మౌనికలు సంయుక్తంగా మాట్లాడుతూ పేద మహిళలు తమ ఆరోగ్యానికి సరిపడే పౌష్టికాహారాన్ని కొనలేని స్థితిలో ఉన్నా కూడా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించే నాణ్యమైన పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటున్నారని వాళ్ళు తమ సంతోష ఆనందాలను వ్యక్తం చేశారు. పౌష్టికాహారంతో హిమోగ్లోబిన్ శాతం పెరిగడంతో పాటు విటమిన్లు, కార్బోహైడ్రేడ్లు,ఖనిజ పోషకాలు పుష్కలంగా దొరుకుతున్నాయని అన్నారు. గర్భిణీలు నిర్ణీత కాలంలో రక్త పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు మేరకు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభ కిరణ్మయి,ఏ.నరసమ్మ,నాగమల్లేశ్వరి భారతి హేమలత హేమావతి షర్మిల కన్నంబా పాల్గొన్నారు.

## బెల్టు తీయాలంటే బెనుకేలా

- విచ్చల విడిగా గ్రామాలలో మద్యం అమ్మకాలు
- పట్టించుకోని పోలీసులు

తొట్టంబేడు, సెప్టెంబర్ 23, మనం న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమ మద్యం విచ్చలవిడిగా 24 గంటలు అందుబాటులో ఉంటోంది.క్వార్టర్ పై 50 రూపాయలు అదనంగా పెంచి అమ్ముతున్నారు. అయినప్పటికి నిద్రలేచినప్పటి నుంచి నిద్ర పోయేంతవరకు అక్రమ మద్యం అందుబాటులో ఉంటుంది. మందుబాబులు ఈ మద్యాన్ని సేవించి గ్రామాలలో స్థానికులపై, వాళ్ళ కుటుంబీకులపై పలు గొడవలకు దిగుతున్నారు. మందుబాబులు నిద్ర లేచినప్పటి నుంచి మద్యాన్ని సేవించి ఆహారం తీసుకోక అనారోగ్యాల భారినపడి హాస్పిటల్స్ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీని ఫలితంగా నిరుపేద కుటుంబాలు, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో ఐదు నుంచి ఆరు వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. ముఖ్యంగా ఇలగనూరు సమీపంలో ఉన్న కొన్ని కిరాణా షాపులు, పూడి, శేషమ నాయుడు కండ్రిగ, కనపర్తి,పిల్లమేడు గ్రామాలలో ఉన్న కొన్ని కిరాణా షాపులలో బెల్టు షాపులు మద్యాన్ని అమ్ముతున్నారు. ప్రతి పంచాయతీకి సచివాలయం ఏర్పాటు చేసి మహిళ పోలీసులను ఏర్పాటు చేసినప్పటికీ ఈ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోలేక విఫలమవుతున్నారు. ఇటు పోలీస్ శాఖ గానీ ,ఎక్సైజ్ శాఖని నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. బ్రాందీ షాపుల నుండి వందల సంఖ్యలో క్వార్టర్ బాటిల్లు బెల్ట్ షాపులకు చేరుతున్నాయి.అధికారులు కొండలను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఒకటి అర షాపులను పట్టుకుని కేసులు కడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ బెల్ట్ షాపులను సంపూర్ణంగా నిర్మూలించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మానవాళి మనుగడకు నావల్ డ్రగ్ డెలివరీ సిస్టం ఉత్తమం




రామచంద్రాపురం,సెప్టెంబర్ 22, మనం న్యూస్: విషపూరితల నుండి రక్షణ కోసం మానవాళి మనుగడకు నావల్ డ్రగ్ డెలివరీ సిస్టం ఎంతో ఉత్తమమైనదని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫార్మసిటికల్ టెక్నాలజీ ప్రొఫెసర్ నాగరాజు అన్నారు. రామచంద్రపురం మండలంలోని వెంకట రామాపురం లో ఉన్న శ్రీ సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల నందు జేఎన్టీయూ అనంతపురం సమన్విల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సంయుక్తంగా ఫార్మసీ అధ్యాపకులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగవ రోజైన శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావల్ డ్రగ్ డెలివరీ సిస్టం స్థిరపమైన వ్యాధుల పైన ఎంతగానో ప్రభావితం చూపుతోందని చెప్పారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి వైరాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ గొల్ల మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు, నిర్వహణకు, చికిత్స విధానంలో మార్పుకు నానో టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని వివరించారు . మారుతున్న కాలాలకు అనుగుణంగా సంక్రమించే వ్యాధులను నయం చేయటానికి కనుగొనబడే కొత్త మందుల పై విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో హెచ్ఐవి క్యాన్సర్ వంటి వాటిని నివారించడానికి కొత్త చికిత్స విధానం కావలసి ఉంటుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే అధ్యాపకులు కూడా నూతన విధానాలపైన నిత్య ప్రయోగ కర్తలుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అతిథులను మిమెంటోళ్లు ఇచ్చి దుస్సాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు పలు కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టండి

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు




గుడిపాల, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లాజాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు నియోజక వర్గం గుడిపాల మండల ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయిలో జగనన్న కు చెబుదాం కార్య క్రమంలో భాగంగా వివిధ సమస్యల పరిష్కారంనిమిత్తం వచ్చిన అర్జీ దారులసమస్యలను విని సంబంధిత అధికారులతో సమస్యపరిష్కరించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసు కుంటూ పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినప్రతిష్ఠాత్మక కార్యక్రమాలలో ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం మండల స్థాయిలోజరుగుతున్న జగనన్నకు చెబుదాంకార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని, ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలపరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ మండల స్థాయి లోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలనుచేపట్టడంలో భాగంగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతు న్నదన్నారు .స్పందన కార్యక్రమాన్ని మరింత మెరుగు పరిచి జగనన్న కు చెబుదాం కార్య క్రమాన్ని ప్రభుత్వం



నిర్వహించడం జరుగుతుందనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంనిమిత్తం జిల్లా స్థాయి లో,డివిజన్ స్థాయి లోప్రతిసోమవారం జగనన్నకుచెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తున్నదని దీన్ని విస్తృతం చేస్తూ ప్రభుత్వం వారంలో రెండు రోజులు మండల స్థాయిలోబుధవారం, శుక్రవారం లలోనిర్వహించడం జరుగు తున్న దని, మండల స్థాయి లో నిర్వహించేజగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కూడా పాల్గొనడం జరుగు తున్నదనితెలిపారు. తద్వారా కొన్ని సమస్యలనుఅక్కడికక్కడేపరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని ఈ సౌకర్యాన్ని అర్జీ దారులు సద్విని యోగం చేసు కోవాలన్నారు.. ఇలా వారంలో రెండు రోజులు మండల స్థాయిలో జరిగే జగనన్న చెబుదాం కార్యక్రమంలో అందిన అర్జీలపరిష్కారానికి తీసుకున్న చర్యలపై 15 రోజులు తర్వాత మరలా సంబంధిత శాఖలఅధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూసమస్యలు అధికంగా రావడం జరుగు తున్నదని, ఈ సమస్యల పరిష్కారం కొరకు తహసీల్దార్లు, సంబంధితఅధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిసమస్య పరిష్కారమయ్యే పక్షంలో అక్కడి కక్కడేపరిష్కరించాలని లేని పక్షంలో అర్జీదారునికి సమస్యపరిష్కరించక పోవడానికి గల కారణాలను సవివరంగా వివరించాలన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యలపరిష్కారానికి చేపట్టిన జగనన్నకుచెబుదాం కార్యక్రమ యొక్క ఆశయం నెరవేరేలాఅధికారులందరూ పని చేయాలని జేసి ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా అందిన అర్జీలను పూర్తి నాణ్యతతో పరిష్కరించాలనన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య, జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ,డ్వామా పీడీలు తులసి, గంగా భవాని, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల అధికారులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, ఆర్ బి ఎస్ఈ ఉమా మహేశ్వర రెడ్డి,పి ఆర్ ఈఈ చంద్ర శేఖర్ రెడ్డి,డిపిఓ లక్ష్మి, డిఎల్డిఓ రవి కుమార్, నియోజకవర్గప్రత్యేక అధికారి రవి కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ రాజశేఖర్ రెడ్డి,డిప్యూటి తహసీల్దార్ కల్యాణి, ఎంపీపీ ప్రసాద రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌తో వైస్సార్సీపీ అంతం మొదలైంది

కుప్పం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ కొన సాగుతున్న రిలే నిరాహారదీక్షలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆధారాలు లేకుండా నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా హేయమైన చర్యగా బావిస్తున్నాము అని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని 6 క్లస్టర్లు గా విభజించి కేంద్రప్రభుత్వం సహాయంతో ఒక్కో క్లస్టర్‌కి 559 కోట్ల 34 లక్షలు లెక్కన 3,350 కోట్ల ఖర్చుపెట్టి నై పుణ్యాబివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు అని అన్నారు. దేశంలో నంబర్ వన్ కంపెనీ అయిన సిమెన్స్ కంపెనీ వాళ్ళని బ్రతిమిలాడి ఆంధ్ర రాష్ట్ర యువత కోసం మన రాష్ట్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో పెద్ద పెద్ద మిషన్స్, రోబోటిక్ టెక్నాలజీ, హార్డ్వేర్, సాఫ్ట్వేర్ రంగాలకి సంబందించిన కంప్యూటర్లు ఏర్పాటు చేసారని అవి ఇప్పటికి అక్కడే ఉన్నాయి అని వైస్సార్సీపీ కళ్ళు లేని కబోదులు వెళ్తే అవి పనిచేసే శబ్దాలు అయిన వినొచ్చు అని ఎద్దేవా చేశారు. మన యువత భవిష్యత్ కోసం చవు తున్న, చదువుకున్న విద్యార్థులో నైపుణ్యాభిరుద్ది పెంపొందించడం కోసం బాబు గారు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో ఏదైతో సిమెన్స్ కంపెనీకి డబ్బులు ఇచ్చారు అని చెపుతున్నారో ఆ కంపెనీ మాజీ ఎండి సుమన్ బోస్ మీడియా ముందుకు వచ్చి మొత్తం చెప్పారు మాదగ్గర ఆడిట్ రిపోర్ట్ కూడా ఉంది అని చెప్పిన కంపెనీ వాళ్ల దగ్గరకు సిఐ డిఅధికారులు పోకుండా జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాట్టిస్తున్న దానిని బట్టే తెలుస్తోంది ఇది కక్ష పూరితంగా చేయించారని అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి 16 నెలలు అవినీతి కేసులో జైల్లో ఉండటం తో చంద్రబాబు నాయుడు గారికి కూడా అవినీతి మరక అంటించాలి అనే దురుద్దేశం తోనే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆధారాలు లేకపోయినా కేసు కట్టి జైల్లో పెట్టించారు అని అన్నారు. సిఐడి అధికారాలు అవినీతి జరిగింది అని అంటున్న 371 కోట్లు గురించి అచ్చెన్నాయుడు మీడియా సమావేశం పెట్టి ఆ డబ్బులు మా అకౌంట్లు లోకి కానీ మా బంధువుల సన్నిహితుల అకౌంట్లులోకి గాని వచ్చినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాం నిరూపించలేక పోతే మీరు తప్పు ఒప్పుకొని క్షమాపణ కోరుకుంటారా అని సవాలు విసిరితే దాని గురించి జగన్మోహన్ రెడ్డి అండ్‌కో. దీనిగురించి ఇప్పటికి స్పదించలేకపోవడం ఏంటో అర్థం కావటం లేదు అని అన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ని, అభివృద్దిని గాలికి వదిలి చంద్రబాబు నాయుడుని ఎలా జైల్లో పెట్టించాలి నారా లోకేష్‌ని ఎలా ఇరికించాలి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తల పైన ఏ కేసులు పెట్టించాలి అనే ఆలోచించడం లాంటి వికృత చేష్టలు చూస్తుంటే ఇటువంటి సైకో ముఖ్యమంత్రి పరిపాలనలో ఉన్నామా అని ప్రజలు బాధపడుతున్నారు అని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి, ఎన్నికల్లో గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయడం తధ్యం అని అన్నారు చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టు అత్యంత దుర్మార్గంఎన్ని తప్పుడు కేసులు పెట్టిన ఎన్ని పీటి వారెంట్లు ఇచ్చిన చంద్రబాబు గారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువా రు ఖండిస్తున్నారు.బాబు బిక్షతో ఐటీ రంగంలో ఎంతో ఉన్నత స్థానాలకు ఎదిగిన యువత బాబు గారి అక్రమ అరెస్టుతో స్వచ్ఛందంగా బయటికి వస్తున్నారు.ఆ మహావృక్షం నీడని పెరిగిన ఎంతో మంది రోడుపైకి వచ్చి బాబు కోసం తమ నిరసన తెలుపుతున్నారు.సైకో ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రజలందరూ పోరాటాలు చేయాలి.ఓటు అనే ఆయుధంతో సైకోను ఈ రాష్ట్రం నుంచి తరిమి కొడదాం. వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలుపుదాం జగన్నాటకానికి త్వరలోనే తెరఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు. వైసీపీకి టీడీపీ నాయకుల హెచ్చరికముఖ్యమంత్రి జగన్నాటకానికి ప్రజలు తెరదించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు టీడీపీ అదరదు... బెదరదని, సంక్షోభాలు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు.ఇబ్బందులను ఎదుర్కొనే సత్తా తమ పార్టీ శ్రేణులకు ఉందని అన్నారు.మా నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి తాత్కాలికంగా రాక్షసానందం పొంద



## స్కిల్ కుంభకోణం కేసులో ఏసీబీ కోర్ట్, హైకోర్టు ఉత్తర్వులు సమర్థనీయం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: స్కిల్ డెవలప్‌మెం ట్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ను ఏపీ హైకోర్టు కొట్టివేస్తూ, ఏపీ సిఐడికి 2 రో జుల కస్టడీ ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్ట్ శుక్రవారం వెలువరిం చిన ఉత్తర్వులు సమర్ధనీయమని తిరుపతి జిల్లా వైయస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు టి. మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు) అన్నారు. చంద్ర బాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కుంబకోణం కేసులో 37వ నింది తుడు. తన మీద నమోదైన యఫ్ఐఆర్ ని కొట్టివేయాలని, అలాగే విజయ వాడ ఏసీబీ కోర్టు తనకు విధించిన రిమాండును రద్దు చేయాలంటూ చం ద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలుచేయగా ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు దీన్ని శుక్రవారం కొట్టివేసింది.

ఈ కేసులో ఇప్పటికే సిఐడి 140 మంది సాక్ష్యులను విచారిం చిందనీ, 4000 పత్రాలను సేక రించిందని, దర్యాప్తులో పురోగతి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి తరుణంలో మినీ ట్రయల్ (చిన్న విచారణ) చేపట్టాజాలమని హైకోర్టు తన ఉత్తర్వుల్లో గుర్తుచేసిందని దొరబాబు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబుకి ఏసీబీ కోర్టు ఇచ్చిన రిమాండ్ విషయంలో జోక్యం చేసుకోజాలమని హైకోర్టు స్పష్టం చేసింది.

### రెండు రోజుల సిఐడి కస్టడీ

తదుపరి విచారణ నిమిత్తం చంద్రబాబుని 5 రోజుల కస్టడీ కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్లో ఏసీబీ కోర్టు చంద్రబాబుని రెండు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సమంజసం అని దొరబాబు అన్నారు. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నందునే కోర్టు రెండు రోజుల కస్టడీకి అనుమతిచ్చిందని అన్నారు. కానీ కొందరు తెలుగుదేశం పార్టీ నేతలు న్యాయస్థానాలను విమర్శించడం విడ్డూరమని దొరబాబు ఆందోళన చెందారు.

## తిరుచానూరులో సర్పంచ్ అన్నదానం

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామ పంచాయతీలోని ఆర్‌కే కళ్యాణ మండపం వద్ద గల వినాయక స్వామి విగ్రహం దర్శించుకొని పూజ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యోగిమల్లవరం పరమేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తిరుచానూరు వార్డు మెంబర్ లోకేష్ రెడ్డి,తిరుచానూరు ఎంపిటిసిలు సుబ్రహ్మణ్యం రెడ్డి కె.నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపిటిసి బి.యోగనందరెడ్డి, తిరుచానూరు వార్డు మెంబర్లు మునేం ద్ర రాయల్, చంద్రశేఖర్ ఆజాద్, ఆర్ ఆర్ యూత్, సి.ఎస్.ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో 11వ వార్డు వల్లభ నగర్‌లో అన్నదానం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 22, మనం న్యూస్: తిరుపతి రూరల్ గాంధీ పురం సర్పంచ్ మన్నూరు లక్ష్మి శివ కుమార్ ఆధ్వర్యంలో 11 వ వార్డు వల్లభ నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పంచాయతీలోని మొత్తం వార్డు మెంబర్లతో కలిసి 200 మందికి అన్నదానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశామని తెలిపారు సందర్భంగా నాలుగు రోజులగా పంచాయతీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు అనంతరం ఐదవ రోజు అన్నదానానికి సహకారుల అందించిన వారు సునీల్ క్యాటరింగ్ మరియమ్మ, రమ్య ఈ కార్యక్రమంలో మాధవి, మోహన్ విశ్వనాథ్, కుమార్, గణేష్, మణి పాల్గొన్నారు

## శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



తిరుపతి, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు శ్రీ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనిల్ రెడ్డి ఉపాధ్యక్షులు తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి సంబరాలు జరిగాయి. దీనిలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ యువనేత ఎంఆర్ పల్లి కోఆర్డినేటర్ పట్టు బాల చిరంజీవి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎయిర్ బైపాస్ రోడ్ లో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది వినాయక చవితి పండుగ ఉత్సవాల్లో ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు శ్రీ వినాయక విగ్రహాలను 10 మందికి అందించేందుకు తాను ముందు ఉండి సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 500 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు వాసు యాదవ్ శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గోపి గోవర్ధన్ ఫ్రేమ్ మస్తాన్ వెంకటేష్ బాల పవన్ ఎస్కే రెడ్డి రవీంద్రారెడ్డి భువన రెడ్డి స్థానిక యువత మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలో రైతులు

- జగన్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు పైశాచిక ఆనందం పొందుతున్నారని పులివర్తి నాని ఆగ్రహం
- కక్ష సాధింపు చేస్తున్న జగన్
- సాధింపులోనే పతనం
- తెలుగు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శివకోటిరెడ్డి
- రైతుల కన్నీటి ప్రవాహంలో వైసిపి తుడిచిపెట్టుకుపోతుంది
- మహిళా రైతు అనార్కలి
- చేసిన తప్పుకు ప్రజల ముందుకు రాలేకపోతున్న వైసిపి నాయకులు



చంద్రగిరి, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ చంద్రగిరిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలలో శుక్రవారం నియోజకవర్గ రైతులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ బాబు వెంటే మీమంతా అనే నినాదంతో రిలే నిరాహారదీక్షలకు పలువురు మద్దతు పలికారు.ఈ రిలే నిరాహార దీక్షలో నియోజవర్గంలోని చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రా వారి పాలెం, మండలాల నుంచి వందలాదిమంది తెలుగు రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు. వైసిపి నాయకుల పైచాచికత్వం అరాచకత్వాలపై ముప్పేట మాటల దాడి చేశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా చంద్రబాబు నాయుడు జైలులో ఉంటున్న వీడియోలను తెప్పించుకొని పైశాచిక ఆనందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గత మూడు రోజులకు ముందు గూడూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి కూడా చెప్పినట్లు గుర్తు చేశారు. స్థానిక శాసనసభ్యుడు వీడియోలను పంపే బ్రోకర్ అవతారం దురదృష్టం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన జాతీయ స్థాయి నాయకుడైన చంద్రబాబును ఇబ్బందులకు గురిచేసి శునకానందం పొందుతున్న వారికి ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని హెచ్చరించారు. గురువారం శాసనసభ స్పీకర్ సభలో ప్రవర్తించిన తీరు తెలుగుతనానికి అవమానకరమన్నారు. అధికారులు వైసిపి నాయకులకు దాసులుగా పని చేయటం సిగ్గుచేటని చెప్పారు. వైసీపీ నాయకుల పనితీరు, ప్రవర్తన ప్రజలకు రోత పుట్టిస్తున్నదన్నారు. చంద్రబాబు నాయుడుకి పలు వర్గాల నుంచి లభిస్తున్న మద్దతుతో వైసిపికి చెడ్డీలు తడుస్తున్నాయని తెలిపారు. వారు ప్రవర్తించిన తీర్పు ప్రజల నుంచి అవమానకర సంఘటనలు ఎదురవుతాయని వైసిపి వారు ఎక్కడ బయటికి రావటం లేదన్నారు. రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శివకోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపు చేస్తున్న వైసిపి కక్ష సాధింపులోనే పతనమవుతుందని జోష్యం చెప్పారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క చంద్రగిరిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరులను దోచుకున్నారని ఆరోపించారు. పాకాల నుంచి శ్రీకాళహస్తి వరకు వ్యాపించి ఉన్న స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో ఇసుకను ఎమ్మెల్యే అండ్‌కో కంపెనీ దోచేసిందన్నారు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులు దర్జాగా బయట తిరుగుతుంటే, ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా కోర్టులో చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి తాను చేసిన అరాచకత్వంకు 24 ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మాజీ ఎంపీటీసీ, తెలుగు మహిళా రైతు అనార్కలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ఒక్కో రైతు 100 నుంచి 200టన్నుల చెరుకు పండించే వారని, 100 బస్తాలు వరి పంట సాగుచేసుకునే వారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పనులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందజేశారని గుర్తు చేశారు. ఆవిధంగా రైతుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం అన్యాయమన్నారు. తెలుగు రైతుల కన్నీటి ప్రవాహంలో వైసిపి కొట్టుకుపోవడం ఖాయమని శాపనార్థాలు పెట్టారు. చంద్రబాబును విడుదల చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం లోని మండలాల నుంచి వందలాదిమంది తెలుగు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ నల్లగంగమ్మకు పూజలు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: పట్టణంలోని నల్ల గంగమ్మ ఆలయంలో టిడిపి పార్లమెంట్ కోశాధికారి కంటా రమేష్ ఆధ్వర్యంలోశుక్రవారం చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ పూజలు నిర్వహించారు. ముందుగా వారు గంగమ్మ ఆలయం ముందు 108 కొబ్బరికాయలను కొట్టారు. టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గరుడ సేవ



కాణిపాకం, సెప్టెంబర్ 22, మనం న్యూస్: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి ఆలయం నందు ఈరోజు వైభవంగా గరుడ సేవ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కాణిపాకం చెందిన గొల్ల వంశస్థులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ వాసు, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్రబాబు జన్మదిన సందర్భంగాశుక్రవారం ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్రశేఖర్, నాయకులు నితీష్ కుమార్, ముడుసు గణేష్, వెంకట రమణ యాదవ్, మూర్తి గారి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతం.. శ్రీ కల్యాణ వెంకన్న గరుడోత్సవం

- గరుడునిపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చిన శ్రీవారు
- చిరు జల్లులతో వరుణుడు స్వాగతం
- గరుడోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి
- తిరుపతి పరిసరల నుంచి భారీగా తరలి వచ్చిన శ్రీవారి భక్తులు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్: వేద పండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామాలు , మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో తుమ్మలగుంట క్షేత్రం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం వైభవోపేతంగా సాగింది. తిరుమలకు వెళ్లి శ్రీవారి గరుడోత్సవంను తిలకించలేని భక్తాదులు అందరూ తుమ్మలగుంటకు తరలి వస్తుంటారు. ఈ క్రమంలో సాయంత్రం 4 గంటల నుంచే చుట్టు ప్రక్కల ప్రాంతాలు, పక్క మండలాల నుంచి భక్తులు తుమ్మలగుంటకు అధికంగా తరలివచ్చారు. పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు, విశేష పుష్పాల అలంకరణతో ముస్తాబైన కల్యాణ వెంకన్న గరుడునిపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. వాహన సేవ ముందు కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ఆ తర్వాత ఉదయం 7 గంటలకు కల్యాణ వెంకటేశ్వర స్వామి మోహినీ అవతారంలో పల్లకీపై భక్తులకు దర్శనమిచ్చారు.

### చిరు జల్లులతో వరుణుడు స్వాగతం

గరుడ వాహనదారుడైన శ్రీ మలయప్ప స్వామి అలంకార మండపం



నుంచి బయటకు రాగానే వరుణ దేవుడు చిరు జల్లులతో స్వాగతం పలికారు. వాహనం మొదలయ్యే సరికి వర్షం రావడంతో భక్తులు గోవింద గోవింద అంటూ ఆనందంతో స్వామి వారిని కీర్తించారు.

### గరుడోత్సవంలో జిల్లా కలెక్టర్

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి గరుడ వాహన సేవలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించారు. ఇస్కాన్ ప్రతినిధులు ఆలయం వద్దకు చేరుకుని సారె సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

### శ్రీవారికి సారె సమర్పణ

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడసేవ ప్రారంభానికి ముందు తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవారికి సారె తెచ్చారు. సుమారు వెయ్యి మంది గ్రామస్తులు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, పువ్వులు, పండ్లు తీసుకు వచ్చి స్వామి వారికి సమర్పించారు.

### మోహినీ అవతారంలో నిత్య కళ్యాణ శోభితుడు

తుమ్మలగుంటలో నిత్య కళ్యాణ శోభితుడు.. నిఖిల లోకేశుడైన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుని ఉత్సవాలలో అయిదో రోజు శుక్రవారం ఉదయం స్వామి వారు మోహినీ అవతారంలో పల్లకీపై దర్శనమిచ్చారు. ఈ వాహనంకు వున్న ప్రత్యేకత ఏమంటే మోహినీ అవతారంలో వున్న స్వామి భక్తులను ఆకట్టుకునేలా వివిధ రకాల ఆభరణాలు ధరించి.. కుడి చేతిలో చిలుకను పట్టుకుని.. ముందు ఏర్పాటు చేసిన అద్దంలో ముఖాన్ని చూస్తూ వుంటారు. స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు తరించి పునీతులయ్యారు.

# వినాయకుడి నిమజ్జనంలో అపశృతి

- ట్రాక్టర్‌లో నుంచి పడి విద్యార్థి పరిస్థితి విషమం

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 22, మనం న్యూస్: వినాయకుడి నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న ట్రాక్టు నుంచి పడిన విద్యార్థి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మదనపల్లి మండలంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘటనపై రూరల్ పోలీసులు, బాధితుని కుటుంబీకులు తెలిపిన వివరాలు.. మదనపల్లె మండలం కొండామారి పల్లి పంచాయతీ ఇసుకనూతిపల్లికి చెందిన మధు కుమారుడు జగదీష్ (18) గ్రామస్తులతో కలిసి వినాయకుని నిమజ్జనానికి ట్రాక్టర్లో బయల్దేరాడు. వినాయకున్ని ఊరేగింపుగా తీసుకుని వెళుతున్న సమయంలో ఊరి చివర ట్రాక్టర్ పైనుంచి ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్నేహితులు గమనించి అతడిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయాకు తరలించారు. ప్రస్తుతం జగదీష్ పరిస్థితి విష



మంగానే వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ స్థాయిలో స్కూల్ గేమ్స్ పేడరేషన్ శుక్రవారం359 మంది క్రీడాకారులు కబడ్డీ, త్రో బాల్ బ్యాడ్మింటన్ టెన్నికాయిట్ పోటీలు నిర్వహించి విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. మండల విద్యాశాఖ అధికారి మహబూబ్ బాషా పర్యవేక్షణలో ఈ ఎంపికలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పీఈటీ, పీడీలు పాల్గొన్నారు

## జిపిఎస్ వద్దంటూ ఉపాధ్యాయుల నిరసన



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : తెలుగు గంగ కాలనీ లోనిశ్రీ సరస్వతి బాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు జిపిఎస్ వద్దు ఓపిఎస్ఎ కావాలిఅని నినదించారు. నల్ల రిబ్బన్లతో తమ విధులకు హాజరయ్యి భోజన విరామ సమయంలో తమ నిరసనను తెలియజేశారు. జిపిఎస్ లేకుండా ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏపీసిపిఎస్ఈఏ శ్రీకాళహస్తి అధ్యక్షుడు గంగయ్య, జిల్లా కార్యదర్శి పివి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటాద్రి, గోపి, పావని, సరస్వతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు



తొట్టంబేడు, సెప్టెంబర్ 22, మనం న్యూస్: మండలంలోని సింగమాల గ్రామంలో శుక్రవారం సాయంత్రం వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి చంద్రబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యుల పేరుతో అర్చనలు చేసి పూలభిషేకం తీర్థ ప్రసాదలతో చంద్రబాబు నాయుడు తొందరగా విడుదల కావాలని ఆయన ఆయురారోగ్యాలతో బయటకు రావాలని వీరభద్రస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని నాయకులు కార్యకర్తలు మహిళలు వీరభద్రస్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి. మురళి నాయుడు, డాక్టర్ పోతుంగుంట రాజేష్ నాయుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు,నాయకులు పెద్దసరి మంగారెడ్డి, రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు,మాజీ ఎంపీటీసీ విజయకుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ చలపతి,ఎస్సీ సెల్ నాయకులు నెలబల్లి సునీల్ కుమార్,కొణతం గౌరిశంకర్ పార్లమెంట్ అధికారప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, ఐటీడీపి మండల అధ్యక్షులు కాసరం బాలాజి,వివేకనాయుడు,గంధం శీను, బీసీ సెల్ నాయకులు గుర్రప్ప, కమలనాధ్, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, గోపి, శివ, లావణ్య, కుమార్, మురళీధరరెడ్డి, లెక్కల రమేష్ నాయుడు, శారదమ్మ, ముని. తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోటకొండ హైస్కూల్‌లో గమ్మ్ము తాగిన విద్యార్థి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 22, మనం న్యూస్ : తంబళ్లపల్లి మండలం లోని కోటకొండ జడ్పీ హైస్కూల్లో 7వ తరగతి విద్యార్థి శుక్రవారం గమ్మ్ము తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. విద్యార్థి గమ్మ్ము తాగిన విషయం తెలిసినా.. స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థిని పట్టించుకోక పోవడంతో సహచర విద్యార్థులే బాధిత విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో వారు పరుగున స్కూల్ కు వచ్చి 108లో బాలున్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. అయితే విద్యార్థి ఎందుకు ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడో పోలీసు విచారణలో తేలాల్సి ఉంది.

## సదుంలో కోర్కెలు తీర్చే అరుణాచలేశ్వరుడు

సోమల, సెప్టెంబర్ 22, మనం న్యూస్: భక్తులు అతి విశ్వాసంగా ప్రార్థించే అరుణాశలేశ్వర స్వామిని భక్తులకు చేరువ చేయడానికి సదుం మండలానికి చెందిన భక్తుడు స్థానిక గార్గేయ నది ఒడ్డున నూతన హంగులతో సువిశాలమైన స్థలంలో నిర్మించాడు. తమిళనాడులోని అరుణాశలేశ్వర ఆలయం తరహాలో నిత్య పూజలను ఏర్పాటు చేశారు, అలాగే ప్రతి పౌర్ణమి రోజు పౌర్ణమి జ్యోతిని వెలిగిస్తూ ప్రజల దర్శనార్థం ఆలయాన్ని పూర్తిగా తెరచి ఉంచడానికి ఏర్పాట్లు చేశారు. సాధారణంగా మన జిల్లా వాసులు అధిక సంఖ్యలో పౌర్ణమి పూజలకు అరుణాచలం వెళ్లి వస్తూ ఉంటారు. అక్కడికి చేరుకోలేని భక్తుల కోసం ఈ ఆలయం ఎంతో ఉపయోగకరంగా ఉందని భక్తులు విశ్వసిస్తున్నారు. నిర్మాత మాత్రం ఆలయానికి వచ్చే భక్తుల కోసం సకల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనివ్వండి

- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి
- మండల స్థాయి స్పందనకు 167దరఖాస్తులు



బేతంచేర్ల సెప్టెంబర్ 22. మనం న్యూస్ : ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత నిచ్చి ఫిర్యాదు ధరులు సంతృప్తి చెందే స్థాయిలో త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మండల స్థాయి సచివాలయ స్థాయి సిబ్బందిని ఆదేశించారు బేతంచెర్ల మండల కేంద్రంలోని శేషారెడ్డి హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఇతర జిల్లాధికారులు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో స్వీకరించిన వినతు లను సీరియస్‌గా తీసుకొని నిర్ణీత కాల పరిమితిలోగా ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని సంబంధిత మండల స్థాయి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తి ప్పుకోకుండా రూల్స్ ప్రకారం చేయదగిన పనులను వెంటనే చేయాలన్నా రు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పనులను చేయడంలో ఉన్న ఇబ్బందులను అర్జీదారులకు సవివరంగా తెలియజేసి సంతృప్తి చెందే స్థాయిలో ఎండార్స్ చేసి ఇవ్వాలన్నారు చాలావరకు సమస్యలు మండల సచివాలయ స్థాయిలోని పరిష్కారం అవుతాయని మనసుపెట్టి చేయాలని ఆయన సూచించారు ప్రతిరోజు 3 నుండి 5 గంటల వరకు సచివాలయంలో స్పం దన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు సూచించిన మూడు రిజిస్టర్ లలో సమస్యలను నమోదు చేయాలన్నారు జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన విచారణ జరిపి నివేదికలు పంపాలని జెసి ఆదేశించారు రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక స మస్యలు వస్తున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని మండల స్థాయి అధి కారులు సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమి తిలోగా పరిష్కరించాలన్నారు మండల స్థాయి స్పందనకు 167 దరఖాస్తు లు వచ్చాయని వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మండల పరిధిలోని స్పందనలో పట్టణము గోరుమానుకొండ హెచ్. కోటాల గ్రామాలనుండి పట్టణములో సమషలపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి ఇతర జిల్లా స్థాయి ఉన్నతా ధికారులు ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సి హెచ్ చలం రెడ్డి తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఎంపీడీవో వెంగన్న నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై మండల తహసీల్దార్లతో సమీక్షా సమావేశం

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబర్ 22. మనంన్యూస్ : రెవెన్యూ అంశాలపై మండల తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య. సమీక్ష నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి, ఆదోని సబ్ కలెక్టర్, డిఆర్ఓ కే మధుసూదన్ రావు పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలు. జిల్లాలోని తాసిల్దార్‌లు, సర్వేయర్లు, విఅర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయడంలో తక్కువ పురోగతి సాధించారని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల వివరాలను త్వరితగతిన అప్లోడ్ చేసేలా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని, కొన్ని మండలాలలో ప్రోగ్రెస్ తక్కువగా ఉందని అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించామని అన్నారు. విధులు సరిగా నిర్వహించని వారి పై శాఖపరమైనటువంటి చర్యలు తీసుకొనుటకు సిఫారసు చేయాలని తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ గారు ఆదేశించారు. జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయడం, ఈనామ్ భూముల గురించి, పాత అసైన్మెంట్ భూముల గురించి, ఆబాది సర్వే, రీసర్వే ఫేస్ 3, పిఎం కిసాన్ భూమి లింకేజ్, ఈ క్రాప్ బుకింగ్, కౌలు రైతులకు గుర్తింపు కార్డుల గురించి, క్రాప్ లోన్స్ తదితర అంశాలపై మండల స్థాయి, అధికారులతో కులంక్షముగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని తహసిల్దార్లు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన



కోడుమూరు, సెప్టెంబర్ 22. మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం -స్పందన కార్యక్రమంలో భాగంగా అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహణలో భాగంగా కోడుమూరు ఎంపీడీవో కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం- స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా అందిన ఫిర్యాదులను త్వరితగతిన నాణ్యత తో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం నకు అధిక ప్రాధాన్యత ఇస్తూ స్పందన కార్య క్రమాన్ని మరింత మెరుగు పరిచి జగనన్న కు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందనన్నారు. ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రభుత్వ కార్యాలయానికి వచ్చేఅర్జీదారులకు వారి సమస్యలను పరిష్కరించే దిశలో భాగంగా వెంటనే పరిష్కరించే అర్జీలను నిర్ణీత గడువు లోపలపరిష్కరించాలని, పరిష్కరించలేని సమస్యలను పరిష్కరించకపోవడానికి గల కారణాలను సవివరంగా అర్జీదారునికి వివరించడం ద్వారా అర్జీదారుని సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు.ప్రజా సమస్యలపరిష్కారం నిమిత్తం జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తున్నదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతివారం లోబుధ, శుక్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమనిర్వహణ ద్వారా సమస్యలను మండల స్థాయి లోనేపరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు.కోడుమూరు నియోజకవర్గంలోని బైన్ దొడ్డి, బురాన్ దొడ్డి, కల్లపారి, గ్రామాల రైతులు సాంబశివుడు, గజేంద్ర, శివ, తదితర రైతులు వ్రాసుకున్న మనవి మా నియోజకవర్గంలో మిరప, ఉల్లి, కంది పంటలు వేసుకున్నాము కానీ కెనాల్ కు వచ్చే నీటిని మా నియోజకవర్గానికి రాకుండా ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గంల రైతులు నీటిని వాడుకుంటున్నారు మా నియోజకవర్గానికి కూడ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు అర్జీ సమర్పించారు. కోడుమూరు మండల కేంద్రంలోని కొండపేట ప్రాంతానికి చెందిన పుణ్యవతి వ్రాసుకున్న మనవి తన ఇంటి పైన అప్ స్టైర్ నిర్మించుకొనుచున్నాను మా ఇంటి పైన విద్యుత్ లైన్స్ ఉన్నాయి వాటిని షిఫ్టింగ్ చేయించాలని కోరుతు అర్జీ సమర్పించారు. బ్రాహ్మణ దొడ్డి గ్రామ నివాసి శుభోదయరాజు వ్రాసుకున్న విన్నపము ఏమనగా సర్వే నెంబర్ 694 లో 2 ఎకరాల 50 సెంట్లు భూమి కలదని, అతని భూమిని చుక్కల భూముల జాబితాలో చేర్చియున్నారని, అతని భూమిని చుక్కల భూమి జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ రైతులు శ్రీనివాసులు, సురేష్, వెంకటేశ్వర్లు, మెహరాన్, తదితర రైతులు వ్రాసుకున్న విన్నపం రైతు భరోసా కేంద్రం ద్వారా పప్పు శనగ విత్తనాలు సరఫరా చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టండి

- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్ రావు



కర్నూలు, సెప్టెంబరు 22. మనం న్యూస్ : రహదారులపై ప్రమాదాల నివారణకు అవసరమైన పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్ రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎన్హెచ్ 44 సంతోష్ నగర్ నుండి మానస ధాభా వరకు తాత్కాలిక బ్యారికేడ్స్ ఏర్పాటు గురించి డిఆర్ఓ అడుగగా 15 రోజులలోపు తాత్కాలిక బ్యారికేడ్స్ ఏర్పాటు చేస్తామని ఎన్హెచ్ 44 అధికారులు డిఆర్ఓకు తెలిపారు. ఎన్హెచ్ 40లోని కెజిఎఫ్ ఫుడ్ రెస్టారెంట్ నుండి నంద్యాల హైవే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం వరకు తాత్కాలిక బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఎన్హెచ్ 40 అధికారులను అడుగగా మరుసటి సమావేశం నాటికి శాశ్వత బ్యారికేడ్స్ చేస్తామని ఎన్హెచ్ 40 అధికారులు తెలిపారు. అదే విధంగా రహదారులపై ఉన్న అనధికార ఒపెనింగ్స్ పై ట్రాఫిక్, ఎన్హెచ్ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి అనధికార ఒపెనింగ్స్ పై దష్టి సారించాలని డిఆర్ఓ ఆదేశించారు. ఎన్హెచ్ 40 నందు హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరగా, బి. తాండ్రపాడు ప్రాంతంలో రెండు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడానికి అనుమతులు వచ్చాయని త్వరితగతిన ఏర్పాటు చేస్తామని డిఆర్ఓకు వివరించారు. బళ్ళారి చౌరస్తా, రాజ్ విహార్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు గాను మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ సమీక్ష నిర్వహించి పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామని సంబంధిత శాఖ అధికారులు డిఆర్ఓకు తెలిపారు. నగరంలో పలు ప్రాంతాలలో ప్రయాణికుల సౌకర్యార్థం 9 బస్ స్టేషన్లు ప్రతిపాదించడం జరిగిందని, అయితే వాటికి సంబంధించి సివిల్ వర్క్స్ జరుగుతున్నందున అవి పూర్తి కాగానే బస్ స్టేషన్ ల నిర్మాణం పనులు మొదలు పెడతామని మున్సిపల్ సిబ్బంది డిఆర్ఓకు వివరించారు. రాజ్ విహార్, బళ్లారి చౌరస్తా విస్తరణ పనులకు ప్రణాళిక సిద్ధం చేయడంతో పాటు రాజ్ విహార్ జంక్షన్ అభివద్ధి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, అదే విధంగా కొండారెడ్డి బురుజు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రోడ్డు నుంచి మెడికల్ కాలేజీ, బిర్లా గేట్ జంక్షన్, గాయత్రి ఎస్టేట్ నుంచి బిర్లా గేట్ వరకు ఆక్రమణలు తొలగించేందుకు కూడా మున్సిపల్, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని అధికారులు డిఆర్ఓకు తెలిపారు. నగరంలో సిసి కెమెరాలపై మున్సిపల్ అధికారులు వివరణ ఇస్తూ నగరంలో 32 చోట్ల సోలార్ తో పని చేసే సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన వాటిని కూడా సెప్టెంబరు చివరి నాటికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరంలో పలు ప్రాంతాలలో ఉన్న బ్లాక్ స్పాట్స్, ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతా సమావేశాలకు క్రింది స్థాయి సిబ్బంది హాజరవుతున్నారని, అలా కాకుండా ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే సమావేశాలకు హాజరుకావాలని జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు.రవాణా శాఖ డిటిసి మాట్లాడుతూ కేంద్ర రోడ్ల మరియు రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు హిట్ మరియు రన్ మోటారు ప్రమాదాల పథకం 2022 బాధితులకు హిట్ అండ్ రన్ మోటర్ యాక్సిడెంట్ ఫలితంగా ఎవరైనా మరణించిన సందర్భంలో రూ.2లక్షలు, వ్యక్తికి తీవ్రమైన గాయం అయితే రూ.50వేలు అందజేయడం జరుగుతుంది, అందుకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 6 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం 2023 జూన్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టిఓ రమేష్, ఆర్టీసి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం
- జిల్లా జాయింట్ కలెక్టర్.రాహుల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం



బేతంచేర్ల, సెప్టెంబర్ 22. మనం న్యూస్ : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను,కౌలు రైతులను వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి వి సుబ్బరాయుడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఆర్ ఈశ్వరయ్యలు కోరారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని శేషారెడ్డి హై స్కూల్ నందు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి వచ్చినటువంటి నంద్యాలబ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గారికి రైతుసంఘం కౌలురైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అనంతరం వి. సుబ్బరాయుడు, ఆర్.ఈశ్వరయ్య,లు జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ బేతంచర్ల మండలంలో ఖరీఫ్ సీజన్ లో సకాలంలో వర్షాలు కురవక రైతులు వేసిన పంటలు ఎండిపోయి రైతులు వేసిన పూలు, కొర్ర, తదితర పంటలను,ఎత్తపాయడం జరిగిందన్నారు. రైతులు నష్టపోయారు కాబట్టి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా జాబు కార్డు ఉన్న ప్రతికుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించి, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు వేతనం 600/- రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత మంగ్లవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్. జగన్మోహన్ రెడ్డి డోన్ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా డోన్ మండలంలోని వెంకటనాయుని పల్లెలో జరుగు బహిరంగ సభలో హంద్రీనీవా సజల స్రవంతి కాలువ నుండి బేతంచర్ల మండలంలో ఉండబడిన గూటుపల్లె ముసలాయిచెరువు ముద్దవరం గోర్లగుట్ట గ్రామాల చెరువులను కూడా కలిపి 77 చెరువులలో బేతంచెర్ల మండల చెరువులు కూడా ప్రకటిస్తారు అని రైతులు చాలా ఆశించారు. కానీ మన బేతంచర్ల నివాసి అయినటువంటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు మన మండల చెరువులను వాటిలో కలిపి ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి బేతంచెర్ల మండలంలోని చెరువులకు నీటితో నింపి రైతులకుసాగునీరు ప్రజలకు తాగునీరు అందిస్తారని వారు కోరారు. అలాగే డోన్ నేషనల్ హైవే నుండి బేతంచెర్ల మీదుగా సోమయాజులపల్లె నేషనల్ హైవే వరకు హైవే రోడ్డుకు పోయినటువంటి రైతుల పొలాలకు నష్టపరిహారం చెల్లించి హైవే రోడ్డు పనులు ప్రారంభించాలని లేకపోతే రైతులను కౌలు రైతులను వ్యవసాయ కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి హైవే రోడ్డు పనులు జరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. బేతంచర్ల గ్రామ పంచాయతీ, బుగ్గానపల్లి గ్రామపంచాయతీలు కలిపి బేతంచర్ల నగర పంచాయతీగా ఏర్పడినప్పటి నుండి ఈ రెండు గ్రామాల వ్యవసాయ కార్మికులు ఉపాధి పనులు కోల్పోయారు తప్ప వ్యవసాయ కార్మికులకు నగర పంచాయతీ కావడం వలన ఒరిగింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వఅధికారులు స్పందించి రెండు గ్రామాల వ్యవసాయ కార్మికులకు ప్రత్యామ్నంగా పనులు చూపించి కూలీలను ఆదుకోవాలని వారు కోరారు భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు బ్యాంకు రుణాలు సబ్సిడీలు అందించాలని వారు కోరారు దేవాలయ భూములను సావు చేయి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి ఈ సంవత్సరం కౌలును రద్దు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు రామ్మోహన్ పద్మావతమ్మ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి హైమావతి కె. సుభద్రమ్మ దస్తగిరమ్మ మద్దమ్మ ఎస్ రేష్మ ఎస్ రహంతుల్లా ఎన్. వి. కష్ణన్న మబు పకీరప్ప శ్రీరాములులతో పాటు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ నుండి స్వచ్ఛ భారత్ వైపు ఓ అడుగు ముందుకు వేద్దాం...!

- గ్రామ సర్పంచ్ ముది కుప్పం రూప రామమూర్తి




చంద్రగిరి, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : స్వేచ్ఛ భారత్ నుండి స్వచ్ఛ భారత్ వైపు ఓ అడుగు ముందుకు వేద్దాం...! అని గ్రామ సర్పంచ్ ముదికుప్పం రూప రామమూర్తి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ క్రమంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కలిసి స్వచ్ఛభారత్‌పై పంచాయతీ ఈవో మహేశ్వరయ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక టవర్ క్లాక్ కూడలిలో మానవహారం చేపట్టారు. అనంతరం ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంటామని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞచేశారు. ఈ సం దర్భంగా ఎంపీటీసీ మాధవరెడ్డి మాట్లాడుతూ పంచాయితీల లో ప్రతి ఒక్కరు చెత్త నిల్వ ఉంచుకోకుండా పంచాయతీ వాహనం వచ్చిన పుడు తడి పొడి చెత్తను వేరువేరుగా వాహనంలో వేయాలని ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చైతన్యం పరిచారు. పంచాయతీ ఈవో మాట్లాడుతూ ప్రతినెల మరుగు కాలువలు శుభ్రం చేస్తున్నామని, దోమల నివారణకు పాగించేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందిదేనని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, వార్డు మెంబర్లు రేఖ, హరినాథ్, రాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పీఎంజే జువెల్స్ వారి నూతన షోరూం ఆవిష్కరణ



కర్నూలు, సెప్టెంబర్ 22. మనం న్యూస్ : దక్షిణ భారత దేశంలో పేరుగాంచిన అత్యంత అభిమాన ఉత్తమ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజేశుక్రవారం జువెల్స్ వారు తమ ప్రతిష్టాత్మకమైన నూతన షోరూంను శుక్రవారం కర్నూలు నగరంలోని జ్యోతి మాల్ ఎదుట, మేడం కాంపౌండ్ నందు ప్రారంభించారు. ఈ నూతన షోరూం ను కేడీసీసీ చైర్మన్ ఎస్ వి విజయ మనోహరి, , కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ ఎస్.రేణుక గారు పీఎంజే బిజినెస్ హెడ్ రాంరెడ్డి మరియు పీఎంజే జువెల్స్ కర్నూలు షోరూం హెడ్ రంగారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దక్షిణ భారత దేశంలో ఇది తమ 30వ షోరూం అని యాజమాన్య పేర్కొన్నాది. ఈ సందర్భంగా 22 సెప్టెంబర్ నుంచి 27 సెప్టెంబర్వరకు ప్రత్యేకంగా వివాహ శుభ కార్యాలకు అవసరమైన అద్భుతమైన ఆభరణాల ప్రదర్శనను విస్తత శ్రేణిలో ఏర్పాటుచేశారు. ఎస్వి. విజయ మనోహరి, కే డి సిసి చైర్మన్, మాట్లాడుతూ ఈ నూతన షోరూం నగరానికి కొత్త సొగసులు చేకూర్చటమే కాక నగర వాసులకు కావలసిన ప్రపంచ శ్రేణి అద్భుత ఆభరణాలు అందించే గమ్యస్థానం అవుతుంది అన్నారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా నగర మేయర్ రామయ్య మాట్లాడుతూ '' ఇంట విశిష్టమైన ఆభరణాల షోరూం ఆవిష్కరణలో తాను పాలుపంచుకోవటం ఆనందంగా ఉందని, పీఎంజే జువెల్స్ బందానికి అభినందనలు తెలిపారు. ఈ పీఎంజే జువెల్స్ మన నగరానికి సరికొత్త అందాలు తేవటమే కాక మన నగర శ్రేయస్సుకు దోహద పడుతుందని ఆశిస్తున్నానని, ఆ విజయోత్సం. చూసేందుకు తానూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు.కర్నూలు నగరంలో తమ పీఎంజే జువెల్స్ ప్రారంభించటం తమకు ఎంతో సంతోషంగా ఉందని, నైపున్యతలో రాజీలేని అద్భుతమైన, అసాధారణమైన మరియు ఖాతాదారుల అనుభూతికి అనువైన ఆభరణాలను అందించాలనే ల్కట్టుబాటుతో ఈ షోరూం ప్రారంభించమని మరియు కర్నూలు సామాజిక రంగంలో తాము భాగస్తులు కావాలని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా మాట్లాడిన పీఎంజే జువెల్స్ బిజినెస్ హెడ్ రామ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కర్నూలు పీఎంజే షోరూం హెడ్ మాట్లాడుతూ, ఖాతాదారుల అవసరాలకు మరియు అనుభూతులకు అనుగుణమైన విభిన్న రకాల ఆభరణాలను తమ కర్నూలు షోరూం అందిస్తుంది అన్నారు. తమ షోరూం నందు అడుగు పెట్టిన ప్రతి ఖాతాదారును సంతప్తి పరచుటకు మరియు షాపింగ్ చేయుటలో గొప్ప అనుభతిని కలిగించుటకు అంకిత భావంతో కషి చేస్తాము అన్నారు.కర్నూలు నగరంలోని పిఎంజె జువెల్స్ షోరూం ప్రాచీన సాంప్రదాయ మరియు ఆధునిక మరియు బైస్పోక్ ప్రత్యేక సేకరణలు విస్తతంగా అందిస్తూ ఆభరణాల అభిమానులకు అత్యంత చేరువవుతుంది. ఈ షోరూం నందు అద్భుతంగా రూపొందిన బంగారు, వజ్రాలు, పోల్కా మరియు రత్నాల ఆభరణాలు అందుబాటులో ఉంటాయి. ఇక్కడ ఖాతాదారులు బ్రాండు విశిష్టతను, వారసత్వ నిబద్ధతను, నైపుణ్యతను మరియు విభిన్నమైన విస్తత డిజైన్స్‌ను ప్రత్యక్షంగా చూడ వచ్చును. పిఎంజె జువెల్స్ అంటే విశ్వాసానికి, సమగ్రమైన విలువలకు కట్టుబడి ఉంటుంది ఆభరణాల సష్టించుటలో దశాబ్దాలుగా బ్రాండు వారసత్వం కొనసాగుతున్నాది. ఇవి కేవలం అలకరణ మాత్రమే కాక జీవిత మధుర క్షణాలను చిరస్మరణీయం చేస్తాయి.

## మునిసిపాలిటీలో టిడిపి ఆధ్వర్యంలో అన్నదానం



కుప్పం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించి కొత్తపేటలో నెలకొనియుండు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అతి త్వరలో విడుదల కావాలని ఆకాంక్షిస్తూ టిడిపి శ్రేణులు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పేరుమీద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి. గోపీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, తిరుపతి గంగమ్మ గుడి మాజీ చైర్మన్ ఆర్ ఆర్ రవి, యూనిట్ ఇంచార్జ్ అప్పు ముఖేష్, మాజీ ఎంపిటిసి వేణు, మణి, శ్రీ వినాయక స్వామి గుడి ధర్మకర్త వెంకటేష్, కార్యదర్శి వరదరాజులు, గోవిందరాజులు, ఏఆర్ వాలి, చిన్న బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీశ్రీ సద్గురు దక్షిణామూర్తి స్వామి ఆరాధన



ఆస్పరి, సెప్టెంబర్ 22, మనం న్యూస్: మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ సద్గురు దక్షిణామూర్తి స్వాముల 31వ ఆరాధన నేటి (శనివారం) నుండి ఆదివారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మి, ఎంపిటీసీ చంద్రకళలు తెలిపారు.శనివారం రాత్రి 8 గంటల నుండి గంగాధరయ్య స్వామి ఉపన్యాస కార్యక్రమాన్ని హాలిగేరి గ్రామ వారిచే నిర్వహించును. ఆదివారం ప్రభాత సేవ 9 గంటలకు గంగపూజ గాయత్రి మాత మహాయజ్ఞం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగును.సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ దక్షిణామూర్తి స్వాముల వారి రథోత్సవ నిర్వహిస్తారు. దక్షిణామూర్తి స్వాముల ఆరాధోత్సవ సందర్భంగా భజన పోటీలు శ్రీ శ్రీ సద్గురు దక్షిణామూర్తి స్వాముల 31 వ ఆరాధోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి 9 గంటలకు భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భజిని పోటీలలో పాల్గొనదలచిన వారు ఆదివారం రాత్రి 8 గంటలకు 300 రూపాయలు చెల్లించి పోటీలలో పాల్గొనాలన్నారు.

## మంత్రాలయం చేరిన వాల్మీకి మహర్షి విగ్రహం



మంత్రాలయం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్ ) : వాల్మీకి మహర్షి విగ్రహం శుక్రవారం మంత్రాలయం చేరుకుంది. మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేస్తున్నారు. వాల్మీకి నాయకులు అందరూ కలిసి దాదాపు రూ. 4.80 లక్షలు చందాలు వేసుకుని 13.5 అడుగుల వాల్మీకి మహర్షి విగ్రహాన్ని అళ్ళగడ్డలో తయారు చేయించారు. తయారు చేసిన విగ్రహం మంత్రాలయంకు చేరడంతో విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నుంచి బాలికల కళాశాలతో, డోళ్లు మధ్య శ్రీ మఠం ముఖ ద్వారము వరకు, అక్కడి నుంచి తిరిగి విగ్రహం ఏర్పాటుకు సిద్ధం చేసిన పాత తహసీల్దార్ కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మంటపం వరకు లారీలో ఘనంగా ఊరేగించారు. త్వరలో రానున్న మంచి రోజులు చూసి విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని వాల్మీకి సంఘం పెద్దలు, నాయకులు తెలిపారు.

## రైతు నగర్ వినాయక లడ్డు ప్రసాదం

- వేలంలో 26000/-కు దక్కించుకున్న పాత్రికేయులు గవర రాజశేఖర
- 400 మందికి అన్నదానం



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 22. మనం న్యూస్ : నంద్యాల మండలం రైతు నగర్ లో వినాయకుడి లడ్డు ప్రసాదం వేలంలో .ప్రైం9 /= 9 ఆర్ న్యూస్ ఛానల్ పాత్రికేయులు రాజశేఖర ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా సతీష్ ఉట్కూర్ వారు విగ్రహం అందించగా రైతునగరం వినాయక యూత్ అసోసియేషన్ వారి అద్వర్యంలో అయిదు రోజులపాటు ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు .గణేష్ నిమజ్జనం సందర్భంగా స్వామివారి ప్రసాదాన్ని వేలం వేశారు. లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. చివరికి 26000/-వేలకు ఆయన దక్కించుకుని గ్రామ ప్రజల మధ్యలో ఊరేగింపు ప్రసాదాన్ని తీసుకొని ఇంటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు 400 మందికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా లడ్డు ప్రసాదం కోసం ఎదురు చూసాననీ దేవుడు ఈ రోజు కరునించారని అన్నారు.రాష్ట్రంలోని ప్రజలు అందరూ సుఖశాంతులతో గణనాథుడు ఆశీర్వాదాలు కల్గాలని పేర్కొన్నారు.

## బై బై వినాయక




మహానంది, సెప్టెంబర్ 22, మనంన్యూస్ : వినాయక చవితి సంధర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు శుక్రవారం నిమర్జనం నిర్వహించారు. మహానంది పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సమక్షణంలో వాడవాడలా ఊరేగింపుగా చేసి తెలుగు గంగ కాలువలో నిమజ్జనం చేశారు.అంతకు ముందు భక్తులకువిగ్రహదాతలు కొమ్మొద్ధి సుబ్బయ్య, ఉమాదేవి దంపతులు ప్రసాదాలను అందజేశారు.

# నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 22, మనంన్యూస్ : ఈ నెల 26 వ తేదీన గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సజన అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా.జి.సజన రెండవ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరం తర్వాత కర్నూలులో భారీ ఎత్తున నిమజ్జనం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నీటి ఎద్దడి ఉన్న పరిస్థితుల్లో బాధ్యతా యుతంగా నీటి వనరులను వినియోగించుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందన్నారు. వర్షాభావ కారణాల వల్ల,. తుంగభద్రలో ఇన్ ఫ్లో లేనందున కేసీ కెనాల్‌కు ఆయకట్టు కూడా ఇవ్వాల్సిన నీటిని ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామన్నారు.. అందువల్ల మనకు అందుబాటులో ఉన్న నీటి వనరులను వృథ్ధ పరచకుండా, ప్రజల సెంటిమెంట్లను గౌరవిస్తూనే, ప్రజల త్రాగునీటి అవసరాలను దష్టిలో ఉంచుకుంటూ రెండింటి ని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన బాధ్యత తన మీద ఉందని కలెక్టర్ పేర్కొన్నారు... నిమజ్జన ఉత్సవాలను జాగ్రత్తగా నిర్వహించే విధంగా చూడడంతో పాటు, అదే విధంగా 3, 4 నెలల తర్వాత ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవలసిన అవసరం కూడా ఉందన్నారు. ప్రస్తుతం సుంకేసుల బ్యారేజ్‌లో 1 టిఎంసి నీరు మాత్రమే అందుబాటులో ఉన్నందున గణేష్ నిమజ్జనం కోసం 0.2 టిఎంసి నీటిని మాత్రమే విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు..నీటి వనరులను వథా కాకుండా ఇంట్లో ఏర్పాటు చేసుకున్న మట్టి విగ్రహాలను ఇంట్లోనే నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా పోలీస్ బందోబస్తు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. నిర్దేశించుకున్న రూట్ మ్యాప్ ఉల్లంఘించకుండా చూడాలని సూచించారు. ముందుగా ఏ విగ్రహం వెళ్తే ఆ విగ్రహమే నిమజ్జనం జరగాలని, ప్రతి క్రేన్ దగర పోలీస్ అధికారులను పెట్టి, ఎ



లాంటి శాంతి భద్రతల సమస్య రాకుండా చూసుకోవాలని అదనపు ఎస్పీకి సూచించారు. ఈ నెల 25 వ తేదీ ఉదయం లోపు బ్యారికేడింగ్ పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఓల్డ్ బస్టాండ్ నుండి వినాయక ఘాట్ ప్రాంతం వరకు ప్రతి అర్ధ కిలోమీటర్ కు ఒక బేసిక్ ఫస్ట్ ఎయిడ్ తో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, 108తో పాటు 2 అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని, వీటిని ఏ ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు అందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్ లను ఘాట్ వద్ద ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని అదేశించారు. విగ్రహాలు వచ్చే మార్గాలలో వచ్చే సమయంలో చెట్లు అడ్డం లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 7 క్రేన్ లు మాత్రమే ఉన్నందున మరో 2 క్రేన్‌లను అదనంగా ఏర్పాటు చేయాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్‌ని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిమజ్జన ఘాట్ పరిసరాల్లో ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలను, పెయింటింగ్ పనులు, ఘాట్ లను శుభ్రపరిచే పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. 7 క్రేన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి సంబంధించిన మెకానిక్ లు, పుల్లీస్ కూడా అందుబాటులో ఉంచుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్ సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించడం జరిగిందన్నారు. దారి పొడవునా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు త్రాగునీటి ని కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. వాటితో పాటు ఘాట్ వద్ద ప్యాచ్ వర్క్స్, అడ్డంగా ఉన్న కేబుల్ వైర్ల తొలగింపు చేపడతామని మున్సిపల్ కమీషనర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. అదనపు ఎస్పీ టి.సర్కార్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో 1548 మంది పోలీసులతో బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిజె స్పీకర్ల శబ్దాన్ని ప్రతి 10 నుంచి 15 నిమిషాలకు ఒక సారి తగ్గించినట్లయితే పోలీస్ కమ్యూనికేషన్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. క్రేన్ లు ఏర్పాటు చేయడంతో పాటు అనుకోని సందర్భంలో ఏమైనా రిపేర్లు వస్తే వాటిని



రిపేర్ చేయడానికి మెకానిక్ అందుబాటులో ఉండాలని కోరారు.సుంకేసుల బ్యారేజ్ లో నీటి నిల్వ 1 టిఎంసి మాత్రమే ఉందని జలవనర్లు శాఖ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి కలెక్టర్ కు వివరించారు.విద్యుత్ సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు జనరేటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం విగ్రహాల ఎత్తును కూడా కాస్త పెంచినందున విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తున్నా మని విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి కలెక్టర్‌కి వివరించారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు కష్ణన్న, నగర అధ్యక్షుడు డా. మోక్షేశ్వరుడు, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా సమన్వయ కార్యదర్శి నాగఫణి శాస్త్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కోశాధికారి సుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలన అంబేద్కర్ చిరకాల కోరిక

- రాజ్యాంగంలో పొందుపరిచినా ఎందుకు నిర్మూలించరు
- దళిత రక్షణ యాత్ర ప్రారంభ సభలో వక్తల డిమాండ్

కర్నూలు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : అంటరానితనాన్ని తాను అనుభవించి భరించడమే కాక, కులం కారణంగా సామాజిక తరగతులు తరతరాలుగా ఆర్థికంగా, సామాజికంగా వెలివేయబడుతూ రక్తపు కన్నీరుతో జీవచ్ఛవాళ్ళా గ్రామ సీమల్లో బతుకుతున్నారని. అందుకే అంబెడ్కర్ కులాన్ని కూకటి వేళ్ళతో పెకిలేయాలని, అంటరానితనాన్ని అంతమొందించాలని కలలు కన్నారని, వారి ఆశయ సాధన కోసమే ఈ దళిత రక్షణ యాత్ర అని యాత్ర ప్రారంభంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్, వ్యకాసంల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్ర జీప్ జాతాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ జండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ పెద్దబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ, వ్యకాసం, కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కెవి నారాయణ, యం డి ఆనందబాబు, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ రామాంజనేయులు, న్యాయవాది రవికుమార్, ఆర్వీఎస్ జిల్లా కార్యదర్శి గురు శేఖర్, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం అంతటికీ అవసరమైన పనులు చేస్తూ. ఊరవతలి బతుకులుగా జీవిస్తున్న దళితుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని నిర్వ హిస్తు



న్నామన్నారు. చట్టాలు ఎన్ని వచ్చినా ఉన్నోళ్ల చుట్టాలు గానే మారు తున్నాయని, అట్రాసిటీ చట్టం అండగా ఉన్నా.. 41 సిర్‌పిసి పేరుతో నీరు గారుస్తున్నారన్నారు. దళిత వత్తులు రోజురోజుకీ అడుగంటుతూ బ తుకు కోసం పోరాడుతున్న పరిస్థితి ఉందన్నారు. వీటికి తోడు దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, దగాకు గురవుతున్న దళితులకు ఇస్తున్న సంక్షేమ పథకాలను సైతం సంపూర్ణంగా రద్దు చేశారన్నారు. ఆర్థిక ప్రగతి, ఆత్మగౌరవం కోసం రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రైవేట్ రంగంలోనూ, ప్రమోషన్‌లోను రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో వాడ వాడలా దళితులను చైతన్యం చేస్తూ సెప్టెంబర్ 29న విజయవాడలో మహాదర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మనిషిని మనిషిగా చూడమని కోరుతూ జరిగే ఈ సామాజిక ఉద్యమానికి ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రారంభ సభ కార్యక్రమంలో న్యాయవాది ఆనందరావు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు విజయమ్మ, కరుణాకర్, వికాసం ఉపాధ్యక్షులు వెంకట రాముడు, సహాయ కార్యదర్శి నాగన్న, కర్నూలు మండల కార్యదర్శి గోపాల్, ఆర్టిఐ యాక్టివిస్ట్ లక్ష్మీనారాయణ, కెవిపిఎస్ న్యూ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు యేసు రాజు, భాస్కర్, ఓల్డ్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు రమణ, గురుస్వామి, జిల్లా నాయకులు చక్రపాణి, గోపాల్, రోశయ్య, నరసింహులు మరో వంద మంది పాల్గొన్నారు.

# పెండింగ్ భూ హక్కు పత్రాల పంపిణీ సోమవారంకి పూర్తి చేయండి

- ఆప్షన్ 3 కింద కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించే విధంగా చర్యలు చేపట్టండి
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ : పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీ సోమవారం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని టెలి కాన్ఫరెన్స్ లో మండలాల తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు.శుక్రవారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపీడీఓలు, తదితరులతో రీ సర్వే, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీ సోమవారం నాటికి పూర్తి చేయాలని ముఖ్యంగా ఓర్వకల్లు, కర్నూలు రూరల్, గూడూరు, పెద్దకడబూరు, కోడుమూరు, సి.బెలగల్ మండలాలలోని గ్రామాల్లో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని వాటిని సోమవారం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి అన్ని మండలాలకు లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, మంత్రాలయం మండలానికి గ్రౌండ్ ట్రూతింగ్ 700 ఎకరాలు చేయాలని లక్ష్యాన్ని కేటాయించగా క కేవలం 20 ఎకరాలు చేయడం ఏంటని కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ తహసిల్దార్, మంత్రాలయం సర్వేయర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.. హౌసింగ్‌కి సంబంధించి రేపు హౌసింగ్ డే ఉంది కాబట్టి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ లెవెల్ స్థాయికి, బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి సంబంధించిన పనులలో ఆప్షన్ 3 కింద నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌లతో ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈలు సమావేశం నిర్వహించుకోవాలని అందుకు సంబంధించిన సమావేశపు మినిట్స్ పంపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అదేశించారు. అదే విధంగా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ ప్రతి రోజు కాంట్రాక్టర్ లతో మాట్లాడి పనులలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి కన్వర్షన్ చేసే పనుల పూర్తి బాధ్యత హౌసింగ్ ఏఈల మీద ఉందని చెప్పినప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని శిగుంద, కర్నూలు, కోడుమూరు, ఆదోని అర్బన్ మండలాల హౌసింగ్ ఎఈలను ప్రశ్నించారు? పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా పూర్తి కావాల్సిన ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి కౌతాళం మండలం ఇంకా 96 శాతం ఎందుకు ఉందని సోమవారం నాటికి 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సిమెంట్, ఇసుక కొరత, లేబర్ సమస్య ఉంటే తన దష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. మండల స్థాయిలో బుధవారం/శనివారం నిర్వహించే కో ఆర్డినేషన్ సమావేశాలకు సంబంధించిన మినిట్స్ రేపు సాయంత్రం నాటికి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌కి పంపించాలని సంబంధిత మండల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ 10 గ్రామాల్లో పూర్తయిందని, పెండింగ్ ఉన్న గ్రామాల్లో రేపు సాయంత్రం నాటికి పూర్తి చేయాలని ముఖ్యంగా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో, కోడుమూరు మండలం, వెల్దుర్తి మండలంలోని బుక్కాపురం గ్రామంలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని సంబంధిత మండల తహశీల్దార్లు ఒక ప్రణాళిక రూపొందించుకొని రేపు సాయంత్రం నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వేకి సంబంధించి విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న డేటా వివరాలను ఎంట్రీ చేయడంలో ఆలూరు మండలంలోని కరదిగుడ్డం, కల్లూరు మండలంలోని సల్కాపురం, గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామాలు నిర్దేశించిన గడువు కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో డిఆర్ఓ మధుసూదన రావు, సిపిఓ అప్పలకొండ, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, ఇంఛార్జి హౌసింగ్ పిడి సిద్ధలింగ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి

- ఈ పాస్ మిషన్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి
- ఎడిఎ మహ్మద్ ఖాద్రీ

మంత్రాలయం, సెప్టెంబర్ 22 మనం న్యూస్ : మండలంలోని ఫెర్టిలైజర్స్ నిర్వాహకులు ఈ పాస్ మిషన్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఎడిఎ మహ్మద్ ఖాద్రీ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం తుంగభద్ర గ్రామాల్లోని మారుతి ట్రేడర్స్, పంచముఖి ట్రేడర్స్, భీమా ట్రేడర్స్, సిద్ధి వినాయక ట్రేడర్స్, శ్రీ రామ్ ట్రేడర్స్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి జీరా గణేష్‌తో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల్లో గల ఎరువుల నిల్వలు ఎం త ఉన్నాయి అనే వివరాలు రైతులకు ఇస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పాస్ మిషన్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని నిల్వల్లో తేడాలు వస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులను పురుగుల మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పురుగుల మందులు శాంపిల్స్ ను టెస్టింగ్ కొరకు తీసుకున్నారు. వారి వెంట ఎఇఒ నరసింహులు ఉన్నారు.

## తిక్కారెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు



మంత్రాలయం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్) : మంత్రా లయం టిడిపి ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని వైకాపా నాయకులు వగరూరు విశ్వనాథ్ రెడ్డికి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఎల్లారెడ్డి, చావిడి వెంకటేష్, వగరూరు అబ్దుల్‌లు చురకలంటించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తిక్కారెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కమిషన్ ఏజెంట్‌గా మారిన నువ్వు తిక్కారెడ్డిని విమర్శించడం మంచి పద్ధతి కాదు అన్నారు. నీ సొంత గ్రామంలో వార్డ్ మెంబర్‌గా గెలవలేని నీవు రెం డుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తిక్కారెడ్డిని విమర్శించే స్థాయి నీకు ఎక్కడిదని అన్నారు. గ్రామంలో ఇసుక, మద్యం అమిస్తూ లక్షల లక్షల రూపాయలు సంపాదించుకున్న నువ్వు నిజనిజాలు తెలియకుండా మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగి రెడ్డిని ఏమీ అభివద్ధి చేశావో నిరుపించాలని ప్రతి పక్ష నేత తిక్కారెడ్డి అడగడం తప్పా అని ప్రశ్నించారు. అభివద్ధి చేసి ఉంటే నిరుపించాలే కాని ఏ స్థాయి లేని నువ్వు విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే బంధువు అని చెప్పుకుంటూ అధికారులను బెదిరి స్తూ సొంత గ్రామంలో రైతుల సర్వే నెంబర్లకు రెడ్ మార్క్ వేయించి రైతులను బెదిరించి కమిషన్ ఇస్తే అధికారుల అండతో రెడ్ మార్క్ తీయించి డబ్బులు వసూలు చేయడం లేదా అని ఆరోపించారు. పాత ఇళ్లకు బిల్లులు మంజూరు చేయించుకుని వచ్చిన దానిలో సగ బాగం డబ్బులు తీసుకోలేదా అన్నారు. రైతులు సాగు నీటి కోసం వగరూరు చెరువు కింద ఉన్న ఆయకట్టు కాలువ ను స్వంత డబ్బులు ఖర్చు చేస్తే నేనే చేశానని అధికారుల అండతో బిల్లులు మంజూరు చేయించుకున్నావని ఆరోపించారు. ఇంకోసారి తిక్కారెడ్డి గురించి నిజాలు తెలుసుకోకుండా విమర్శిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, ఎస్‌యం గోపాల్ రెడ్డి, కేశవ్, దస్తగిరి, గోపాల్ తదితరులు ఉన్నారు.

## హెబ్బటం గ్రామ ఇంఛార్జి కార్యదర్శిగా రాజశేఖర్ గౌడ్



హోళగుంద, సెప్టెంబర్ 22, మ నం న్యూస్: హోళ గుంద మండలం హెబ్బటం గ్రామా నికి గత కొన్ని రో జులుగా పంచాయతీ కార్యదర్శి లేక పోవడంతో గ్రామ పంచాయతీకి ఇం చార్జి కార్యదర్శిగా హోళగుంద మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్‌ను నియమించారు. శుక్రవారం నాడు ఆయన హెబ్బటం గ్రామపంచాయతీ ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కషి చేస్తానని అన్నారు.గ్రామంలో నీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి సారించి తదనగుణంగా ప్రజలకు ఇబ్బంది కలగ కుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కష్ణవేణి, ఉప సర్పంచ్ సవారప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది సాధారణ చట్టం కాదు..



(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయంతో చిత్తశుద్ధి కరవైంది. అయితే బిజెపి ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేసింది. ఈ క్రమంలోనే గత దశాబ్ద కాలంలో మహిళలు బలమైన శక్తిగా ఎదిగారు. అందుకే గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతులను చించేసిన పార్టీలే ఇప్పుడు మద్దతు ఇవ్వాల్సి వచ్చింది' అని బీహార్కు చెందిన ఆర్జెడి, యుపిలకి చెందిన సమాజ్వాది పార్టీలాంటి కొన్ని ప్రాంతీయ పార్టీలనుద్దేశించి పరోక్షంగా ప్రధాని మోడీ అన్నారు.ఈ బిల్లుకు 'నారీ శక్తివందన్' పేరు పెట్టడాన్నితప్పుబట్టిన పార్లమెంటులోని కొంత మంది ప్రతిపక్ష ఎంపిలను ప్రధాని దుయ్యబడుతూ, ఈ దేశంలోని మహిళలకు వందనం సమర్పించడం, వారి గౌరవాన్ని ఇనుమడింపజేయడం చేయకూడదా? అని ప్రశ్నించారు. పూర్తి మెజారిటీ ఉన్న బలమైన, స్థిరమైన, నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం వల్లనే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. మహిళల భద్రత, గౌరవం, సంక్షేమం కోసం గత పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టినట్లు ఆయన ప్రకటించారు. కొన్ని నిర్ణయాలకు దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉంటుందని, మహిళా రిజర్వేషన్ బిల్లు అలాంటి వాటిలో ఒకటని ప్రధాని అంటూ, ఈ బిల్లు మహిళల్లో కొత్త విశ్వాసాన్ని పాదుకొల్పి, భారత దేశం ముందుకు సాగడానికి అవసరమైన శక్తిని రెట్టింపు చేస్తుందని అన్నారు. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో కొత్త చరిత్ర లిఖించబడిందన్నారు. 'అలాంటి అవకాశాన్ని ప్రజలు ఈ ప్రభుత్వానికి ఇవ్వడం మా అదృష్టం' అని ఆయన అంటూ.. రాబోయే తరాలు దీనిపై చర్చించుకుంటాయన్నారు.' కుటుంబంనుంచి పంచాయత్ దాకా, ఆర్థిక రంగం మొదలుకొని విద్యారంగం, పారిశ్రామిక రంగం దాకా ప్రతి రంగంలోను మన మహిళా సోదరీమణులు కనీవినీ ఎరుగని రీతిలో అసాధారణమైన రీతిలో రాణిస్తున్నారు. చంద్రుడి పైకి భారత్ను తీసుకెళ్లడంలో మహిళలు గణనీయమైన పాత్ర పోషించారు. స్టార్టప్లు, స్వయం సహాయక బృందాలు, సామాజిక ప్రచారం.. ఇలా దేశంలోని ప్రతి రంగంలోను మహిళల భాగస్వామ్యం బలోపేతమవుతోంది' అని మోడీ అన్నారు. గత ప్రభుత్వాలు బుజ్జగింపు రాజకీయాలు మాత్రమే చేశాయని, అయితే ట్రిపుల్ తలాఖ్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్ల ఆమోదం లాంటి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మహిళ సాధికారత కోసం కృషి చేసింది మోడీ మాత్రమేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీతో పాటుగా బిజెపికి చెందినపలువురు మహిళా ఎంపిలు పాల్గొన్నారు.



## మహా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి

- ఎన్సీపీలో రగులుతున్న వివాదం..
- శరద్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి
- స్పీకర్ను కోరిన అజిత్ మద్దతుదారులు

ముంబై, సెప్టెంబర్ 22 : మహారాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తాజాగా ఉప ముఖ్య మంత్రి అజిత్ పవార్ వర్గీయులు అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. పార్టీ సీనియర్ నేత అజిత్ పవార్ నేతృత్వంలో పార్టీ చీలిన విషయం తెలిసిందే. రెండు వర్గాలుగా విడిపోయిన ఎన్సీపీ.. అసలైన పార్టీ తమదేనంటూ ప్రకటనలు చేసుకుంటున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇరు వర్గాలూ అసెంబ్లీ స్పీకర్కు ఫిర్యాదులు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అజిత్ వర్గంలోని 41మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ శరద్ నేతృత్వంలోని వర్గం స్పీకర్ను కోరిం ది. తాజాగా శరద్ వర్గంలోని ఎమ్మెల్యేలపై డిప్యూటీ సీఎం నేతృత్వంలోని ఎన్సీపీ చీలిక వర్గం ఫిర్యాదు చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందులో జయంత్ పాటిల్, జితేంద్ర అవధ్, రోహిత్ పవార్, రాజేశ్ తోప్, అనిల్ దేశ్ముఖ్, సందీప్ కే.శిర్సాగర్, మాన్సింగ్ నాయక్, ప్రజాక్తా టన్పూర్, రవీంద్ర భుసరా, బాలాసాహెబ్ పాటిల్ ఉన్నారు. కాగా, ఇరు వర్గాలు పార్టీలో ఎలాంటి చీలికలు లేవని ప్రక టించిన విషయం తెలిసిందే. పార్టీ జాతీయ నాయకుడిగా అజి త్ పవార్ను ఆయన వర్గం ఎన్నుకోవడంపై ఇరు వర్గాల నాయ కులు అక్టోబర్ 6న ప్రత్యక్షంగా హాజరుకావాలని కేంద్ర ఎన్నిక ల సంఘం ఆదేశించింది. జూలైలో పార్టీని చీల్చిన అజిత్ పవా ర్.. షిండే నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో కలిసిన విషయం తెలిసిందే. వెంటనే ఆయన రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు.

## ఉదయనిధికి సుప్రీం షాక్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్కు సుప్రీంకోర్టు షాకిచ్చింది. సనా తన ధర్మంపై తమిళనాడు మంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు చే రింది. ఉదయనిధి స్టాలిన్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిష న్ను విచారణకు స్వీకరించిన కోర్టు.. తమిళనాడు ప్రభుత్వం, ఉదయనిధికి నోటీసులు జారీ చేసింది. ఇటీవల తమిళనాడు లో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నా రు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు.. భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు ఉన్నారు. ఇక ఉదయనిధిపై పలు రాష్ట్రాల్లో పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరిం చిన కోర్టు.. ఉదయనిధితోపాటు తమిళ నాడు ప్రభుత్వం, సీబీఐ, తమిళనాడు పోలీసులు సహా 14 మందికి నోటీసులు జారీ చేసింది.

## 2026 తర్వాతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు

- మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 : మాతత్వం చేతిలో బాధ్యత ఉన్నప్పుడే దాని బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. నారీ శక్తి వందన్ చట్టం (మహిళా రిజర్వేషన్ బిల్లు) పార్లమెంటు, లోక్సభ, రాజ్యసభ ఉభయ సభలలో ఆమోదించబడింది. బుధవారం (సెప్టెంబర్ 20) లోక్సభలో మద్దతుగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా రెండు ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, రాజ్యసభలో మొత్తం 214 మంది సభ్యులు బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. ఈ బిల్లు ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే దానిపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీనిపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తాజాగా శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో తెలిపారు.. 2026 తర్వాత అమలులోకి రావచ్చని కేంద్ర మంత్రి అభిప్రాయ పడ్డారు. కొత్త పార్లమెంటు భవనంలో 'నారీ శక్తి బంధన్ చట్టం' ప్రవేశపెట్టినందుకు బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, లోక్సభ, రాజ్యసభ సభ్యులందరికీ ప్రధాన్ కతజ్ఞతలు తెలిపారు. భారత నాగరికతలో మహిళలకు రక్షణ, ప్రత్యేక హక్కులు, సాధికారత సుదీర్ఘ సంప్రదాయం ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా ప్రాతినిధ్యాన్ని కాపాడుకోవడం, మహిళలకు రాజకీయ హక్కు, బాధ్యత కల్పించడం చాలా రోజులుగా సమాజం ముందు ఉందన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. గత మూడు దశాబ్దాలుగా భారత పార్లమెంటు దీనిపై చర్చిస్తోంది. గణేష్ పూజ శుభ సందర్భంగా.. 128వ రాజ్యాంగ సవరణ బిల్లు, మహిళా సాధికారత కోసం మొదటి బిల్లు, కొత్త పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీ నేతత్వంలో నిన్న రాజ్యసభలో ఆమోదించబడింది. ఇది ఇప్పటికే లోక్సభలో ఆమోదం పొందింది. ఇది దేశంలో మహిళా నాయకత్వ అభివృద్ధికి కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించింది. భారతదేశంలో, లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు ప్రాతినిధ్యంలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ నిర్ణయంపై ప్రధాని నేతత్వంలోని ప్రతిపాదనను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించడం సంతోషించదగ్గ విషయం అన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే, మన భారతదేశం మహిళల పట్ల పూర్తి భిన్నమైన దక్పథాన్ని కలిగి ఉంది. స్త్రీలు సమాజంలో అంతర్భాగం. తల్లి అంటే చాలా విశాలమైనది. ఆ తల్లిని గౌరవించేందుకే మోదీజీ ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. దేశంలో మహిళా సాధికారత, అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సంక్షేమ పథకం మాత్రమే కాదు, ప్రసూతి పింఛను పరిమితిని పెంచారు. 33 శాతం మంది మహిళలకు పారామిలటరీ దళాల్లో ఉద్యోగాలు ఇస్తున్నారు. అంతేకాకుండా సైన్యంలో మహిళలు నాయకత్వం వహించిందన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. చంద్రయాన్-3 ప్రచారం విజయవంతం కావడం వెనుక మహిళల పాత్ర ఎంతో ఉంది. ఇది భారతీయ సంప్రదాయం. దీన్ని గుర్తించడానికి సాహసోపేతమైన నిర్ణయం అవసరం, దీనిని మోదీజీ ప్రదర్శించారు. ఈ చొరవను అమలు చేయడంలో దేశం ఏకగ్రీవంగా ఉంది. మన దేశ ప్రజాస్వామ్యానికి మరియు గత 75 సంవత్సరాల ప్రజాస్వామ్య దేశానికి గొప్ప విజయం. దేశం అమత్ పండుగను జరుపుకుంటున్నప్పుడు, దేశ మాతభూమికి ఇంతకంటే గొప్ప బహుమతి మరొకటి ఉండదు. ఇది భారత మాతమూర్తుల బిల్లు. ఆ ఘనత తల్లులదే. తల్లి ఏదైనా చేసినప్పుడు, ఆమె దానిని సమతుల్యం చేసి అందరికి అందిస్తుంది. భారతదేశంలో మహిళా నాయకత్వం ఎప్పటి నుంచో ఉంది. నేడు దేశ ఆర్థిక మంత్రి మహిళ, దేశంలో మహిళా నాయకత్వం రాజకీయంగా, సామాజికంగా చాలా ప్రభావవంతమైన స్థాయిలో ఉంది. ఈరోజు వేడుకగా జరుపుకోవాల్సిన సందర్భం అని కేంద్రమంత్రి తెలిపారు.

## పార్లమెంట్లో ఉగ్రవాద వ్యాఖ్యలు..

- బీజేపీ ఎంపీకి లోక్సభ స్పీకర్ వార్నింగ్..
- బీఎస్పీ ఎంపీపై కామెంట్స్..
- పార్టీ ఎంపీకి బీజేపీ షోకాజ్ నోటీస్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ఎంపీ డానిష్ అలీపై లోక్సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయన ను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. లోక్సభ స్పీకర్ ఓం బిర్లా సైతం రమేశ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. బీజేపీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గురువారం చంద్రయాన్-3 విజయంపై చర్చ సందర్భంగా బిధూరీ బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలను ఆ తర్వాత రికార్డుల నుంచి తొలగించారు. బిధూరీ వ్యాఖ్యల పట్ల విపక్షాలు అభ్యం తరం వ్యక్తం చేశాయి. డానిష్ అలీ గురించి బిధూరీ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం ఇంతకుముందెన్నడూ వినలేదు. పార్ల మెంట్ కొత్త భవనం ఇలాంటి మాటలతో ప్రారంభం కావడం బాధా కరం. బిధూరీ వ్యాఖ్యలు బీజేపీ ఉద్దేశాన్ని తెలియజేస్తోంది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి'' అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఓబీసీలను, ముస్లింలను అవమానించడం బీజేపీ సంస్కృతిలో భాగమని తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ముస్లిం ఎంపీ పట్ల బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీ చేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా దేశంలోని గొప్ప పార్లమెంటరీ సంప్రదాయాలకు తిలోదకాలి స్తున్నారన్నారు. ప్రధాని ఆదేశానుసారమే పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీపై బీజేపీ సభ్యుడు అసభ్య పదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతరక రమని పేర్కొన్నారు.

### స్పీకర్ సీరియస్.. పార్టీ షోకాజ్ నోటీసులు

ఎంపీ వ్యాఖ్యల పట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు అధికార వర్గాల తెలిపాయి. ఈ వ్యాఖ్యల పట్ల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ విచారం వ్యక్తంచేశారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజీ కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ లోక్సభ స్పీకర్కు డానిష్ అలీ లేఖ రాశారు. అభ్యంతరక పదజాలాన్ని వినియోగి ంచడం పట్ల బీజేపీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మరోవైపు రమేశ్ బధూరీ మాట్లాడుతున్న సమయంలో పక్కనే ఉన్న బీజేపీ నేత హర్ష వర్దన్.. నవ్వుతూ కనిపించడం విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రమేశ్ ఏం మాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్ చేశారు.

## మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయొచ్చు..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బిల్లును ప్రభుత్వం అమలు చేయాల్సి వస్తే ఇప్పుడే చేయాలన్నారు. దీనికి డీలిమిటేషన్ ఎందుకని ప్రశ్నించారు. నేటి నుంచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయవచ్చని తెలిపారు. మహిళా రిజర్వేషన్ మంచిదే అయినప్పటికీ.. అందులో రెండు లోపాలున్నాయని తెలిపారు. ముందుగా రిజర్వేషన్ అమలు చేయడానికి ముందు జనగణన, డీలిమిటేషన్ చేయవలసి ఉంటుందని కేంద్రం తెలపగా.. అవసరం లేదని అన్నారు. ఈ రెండు పనులు చేయడానికి చాలా సంవత్సరాలు పడుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అప్పటికి అది అమలవుతుందో లేదో అనేది ఎవరికీ తెలియదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం మళ్లింపుకు పాల్పడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓబీసీ జనాభా లెక్కల నుంచి మ ళ్లింపు జరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని కార్య దర్శులు, క్యాబినెట్ కార్యదర్శుల కులాల వర్గం గురించి ఆ యన ప్రస్తావించారు. ఓబీసీల కోసం ఇన్ని పనులు చేస్తుంటే 90 మందిలో కేవలం ముగ్గురే ఓబీసీ కేటగిరీకి చెందిన వారు ఉండటం ఏంటన్నారు. దేశ బడ్జెట్లో ఐదు శాతాన్ని ఓబీసీ అధికారులు నియంత్రిస్తున్నారని తెలిపారు. ఓబీసీల గురించి ప్రధాని ప్రతిరోజూ మాట్లాడుతున్నారని.. వారి కోసం ప్రధాని ఏం చేశారని ప్రశ్నించారు. నిర్ణయాదికారుల్లో ఐదు శాతం మందికి మాత్రమే ఎందుకు స్థానం కల్పించారని ప్రశ్నించారు. దేశంలో ఓబీసీ జనాభా ఐదు శాతం మాత్రమేనా.. దేశం లో ఓబీసీలు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటానని రా హుల్ అన్నారు. 2010లో యూపీ ఏ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రకారం ఓబీసీ కోటా కల్పించనందుకు చింతిస్తున్నారా అని రాహుల్ను మీడియా ప్రశ్నించగా.. దీనికి ఆయన అంగీ కరిస్తూ.. 100శాతం పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నానన్నారు. అది అప్పుడే జరగాల్సిందని తెలిపారు. కానీ తాము దానిని కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు.

## పొత్తు కుదిరింది..

కర్ణాటక, సెప్టెంబర్ 22 : కర్ణాటకకు చెందిన జనతా దళ్ సెక్యూలర్ (జేడీఎస్).. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో అధికారికంగా చేరింది. బీజేపీ అగ్ర నేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ అనంతరం జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి ఎన్డీయేలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ తాజా పరిణామంతో కర్ణాటకలో బీజేపీ, జేడీఎస్ మధ్య పొత్తు పొడుపులపై గత కొన్నాళ్లుగా వస్తోన్న వార్తలకు ముగింపు పలికినట్లయింది. కాగా, కర్ణాటకలో ఈ రెండు పార్టీల మధ్య సీట్ల కేటాయింపులకు సంబంధించిన వివరాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. రెండు పార్టీల పొత్తు ప్రకటనకు ముందు జరిగిన కీలక భేటీలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా పాల్గొన్నారు. ఈ చేరికతో ప్రధాని నరేంద్ర మోదీ విజన్ మరింత బలోపేతమవుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. అమిత్ షా సమక్షంలో కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నేత హెచ్డీ కుమారస్వామి సమావేశమయ్యారని నడ్డా ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఎన్డీయేతో కలిసి జేడీఎస్ పనిచేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. జేడీఎస్ను హదయపూర్వకంగా తమ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు నడ్డా పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఎన్డీయేను, ప్రధాని నరేంద్ర మోదీ 'న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా' విజన్ను మరింత బలోపేతం చేస్తుందని ఆయన ట్వీట్ చేశారు. అభివృద్ధి చెందిన భారత్పై మోదీజీకి ఉన్న నమ్మకం ఉంచి జేడీ(ఎస్) ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను భావిస్తున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇటీవలే జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసిన జేడీఎస్.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని గతంలో చెప్పింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం యడియూరప్ప లోక్సభ ఎన్నికల్లో జేడీఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. జేడీఎస్కు మాండ్యతో పాటు మరో మూడు లోక్సభ సీట్లు ఇస్తామని కూడా ఆయన ఆ సందర్భంలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఇరు పార్టీల మధ్య పొత్తు తథ్యమేనని పలురకాల ఊహాగానాలు కూడా వ్యక్తమయ్యాయి. ఎట్టకేలకు ఆ వార్తలను నిజం చేస్తూ ఇరు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి.

## భారత్-కెనడాల మధ్య ఉద్రిక్తతలు..

న్యూఢిల్లీ/టొరంటో, సెప్టెంబర్ 22 : భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన టికెట్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ ప్రణాళికల్లో మార్పులు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ట్రావెల్ ఏజెన్సీలు అభిప్రాయపడుతున్నాయి. గతంలో కంటే ప్రస్తుతం భారత్-కెనడాల మధ్య విమాన టికెట్ ధరలు 25 శాతం మేర పెరిగాయని తెలిపాయి. గురువారం భారత్కు వచ్చే కెనడా పౌరులకు వీసాల జారీని కేంద్రం తాత్కాలికంగా నిలిపివేయడంతో ఢిల్లీ నుంచి టొరంటో విమాన టికెట్ బుకింగ్స్కు చివరి నిమిషంలో డిమాండ్ పెరిగిందని వెల్లడించాయి. భారత్-కెనడాల మధ్య ఎయిర్ ఇండియా, ఎయిర్ కెనడాలు విమాన సర్వీసులను నిర్వహిస్తున్నాయి. వారానికి 48 విమానాలు ఇరు దేశాల మధ్య రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతిరోజు ఢిల్లీ-టొరంటో, ఢిల్లీ -వాంకోవర్ మధ్య ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను నిర్వహిస్తోంది. ఇక ఎయిర్ కెనడా ఢిల్లీ -టొరంటో మధ్య ప్రతి రోజూ విమాన సర్వీసులను నడుపుతోంది. దాంతోపాటు వారంలో మూడు విమాన సర్వీసులను ఢిల్లీ-మాంట్రియల్ మధ్య నిర్వహిస్తోంది. అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ మార్కెట్లో భారత్-కెనడా వాటా 1.2 శాతం కాగా, కెనడా విమాన రవాణాలో భారత్ నాలుగో అతిపెద్ద దేశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య 6,78,614 మంది ప్రయాణించారు. తాజాగా ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ-టొరంటో విమాన టికెట్ ధరల గురించి విచారించే వారి సంఖ్య పెరిగిందని ట్రావెల్ ఏజెన్సీలు తెలిపాయి.




# అద్భుత విజయం

## వన్డేల్లో నంబర్ 1 ర్యాంకుకు టీమిండియా

భారత జట్టు మళ్లీ వన్డేల్లో నంబర్ 1 ర్యాంక్ దక్కించుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అద్భుత విజయం సాధించిన టీమిండియా 116 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకుంది. 115 పాయింట్లు ఉన్న పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ఈమ్యాచ్లో చివరిదాకా పోరాడి ఓడిన ఆసీస్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మొహాలీ స్టేడియంలో ఉత్కంఠ పోరులో రాహుల్ సేన కంగారూలను 5 వికెట్ల తేడాతోచిత్తు చేసింది. దాంతో, ఈ స్టేడియంలో ఆసీస్‌పై 13 ఏళ్ల తర్వాత తొలిసారి గెలుపొందింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 277 ఛేదనలో ఓపెనర్లు శుభ్మన్ గిల్(74 63 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సు), రుతురాజ్ గైక్వాడ్(71 77 బంతుల్లో 10 ఫోర్లు) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత కెప్టెన్ రాహుల్(56 నాటౌట్), ఆసీస్‌పై వరుసగా మూడుసార్లు గోల్డెన్ డక్ అయిన సూర్యకుమార్ యాదవ్(50) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలుపు వాకిట నిలిపారు. ఈ విజయంతో భారత్ మూడు వన్డేల సిరీస్లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.



మొహాలీ: ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ(5/51) ఐదు వికెట్లతో దుమ్ము రేపాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 276 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డేవిడ్ వార్నర్(53 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. జోష్ ఇంగ్లిస్(45), స్టీవ్ స్మిత్(41), మార్నస్ లబుషేన్(39) పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ ఐదు వికెట్ల తోడుగా.. జస్ప్రీత్ బుమ్రా, రవీచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. మహమ్మద్ షమీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే మిచెల్ మార్ష్(4) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్‌తో కలిసి డేవిడ్ వార్నర్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. క్రీజులో సెట్ అయ్యేందుకు సమయం

## రఫ్ఫాడించిన షమీ..

తీసుకోవడంతో ఆసీస్.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 42 పరుగులే చేసింది. పవర్ ప్లే అనంతరం ధాటిగా ఆడిన వార్నర్ 49 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 94 పరుగులతో క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జడేజా విడదీసాడు. డేవిడ్ వార్నర్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ కొద్ది సేపటికే హాఫ్ సెంచరీకి చేరువైన స్మిత్ను షమీ క్లీన్ బౌల్ చేశాడు. ఈ పరిస్థితుల్లో మార్నస్ లబుషే, కామెరూన్ గ్రీన్(31) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే అశ్విన్ తెలివైన బంతితో లబుషేన్ను స్టంపౌట్ చేయగా.. సూర్యకుమార్ యాదవ్ సూపర్ ఫీల్డింగ్‌కు కామెరూన్ గ్రీన్ రనౌట్గా వెనుదిరిగాడు. అనంతరం జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినీస్ కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ జోడీని షమీ విడదీసాడు. మార్కస్ స్టోయినీస్(29)ను క్లీన్ బౌల్ చేయగా.. జోష్ ఇంగ్లిస్(45)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. చివర్లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో ఆసీస్ 276 పరుగులు చేయగలిగింది.



## 'జవాన్ 2'లో విజయ్!.. ప్రియమణి ఏమన్నారంటే?

అట్లీ దర్శకత్వంలో షారుక్ ఖాన్ హీరోగా నటించిన తాజా బ్లాక్ బస్టర్ 'జవాన్'. ఇందులో నటి ప్రియమణి ఓ కీలక పాత్రలో కనిపించారు. ఈ చిత్రం విడుదల ముందు నుంచే వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ఆమె ఆసక్తికర విషయాలను వెల్లడిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో సీక్వెల్ గురించి మాట్లాడారు. అందులో విజయ్ ఉండే అవకాశం ఉందా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. ''జవాన్' సినిమా ప్రకటన రాగానే అందులో కోలీవుడ్ హీరో విజయ్ ఉన్నారనే వార్త వైరల్‌గా మారింది. నేను ఆ వార్త నిజమనుకున్నాను. అట్లీ దగ్గరకు వెళ్లి విజయ్‌తో నాకు ఓ సన్నివేశాన్ని రాయండి అని అడిగాను. అవకాశం ఉంటే అతడి భార్య పాత్ర నాకు ఇవ్వండి అని చెప్పాను. దానికి అట్లీ కూడా సరే అన్నారు. 'అలాంటి పాత్ర ఉండేలా ప్రయత్నిద్దాం' అని అన్నారు. కానీ, వెంటనే నవ్వుతూ ఆ టాపిక్‌ను మార్చేశారు. ఆ నవ్వు వెనుక అర్థం ఎవరికీ తెలీదు'' అని అన్నారు. ఇక 'జవాన్ 2' గురించి చెబుతూ..'ఒకవేళ దీని సీక్వెల్ వస్తే అందులో విజయ్ ఉన్నారో.. లేదో అధికారికంగా చెప్పే వరకు తెలియదు' అని ప్రియమణి వివరించారు. అలాగే 'జవాన్'లో తన పాత్ర గురించి మాట్లాడిన ప్రియమణి..''కొవిడ్ సమయంలో అట్లీ జూమ్ మీటింగ్‌లో నాకు ఈ కథను వివరించారు. నాకు చాలా నచ్చింది. కొత్తగా ఉందని.. చేస్తానని చెప్పాను. ఈ తరహా పాత్రలు దక్షిణాదిలో నేను ఇప్పటి వరకూ చేయలేదు. ఇక షారుక్ నటన చూస్తూ పెరిగాను. ఆయనతో నటించడం ఓ సవాలుగా అనిపించింది. నా పాత్రకు నేను వంద శాతం న్యాయం చేయాలని భావించాను. ఈ సినిమా ఇంత పెద్ద విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందుతుందని అనుకోలేదు. ఇంత గొప్ప సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది'' అని తెలిపారు.

మనం సినిమా
manamcinema



## ఆస్కార్ రేసులో దసరా, బలగం..!




అనితర సాధ్యం అనుకున్న ఆస్కార్ను ఆర్ఆర్ఆర్ గెలిచి తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డు వరించింది. ఆస్కార్ రాకతో తెలుగు ప్రేక్షకుల సంతోషం అంతా ఇంతా కాదు. ఇక ఈ సినిమా ఇచ్చిన ఊపుతో పలువురు దర్శక నిర్మాతలు తమ సినిమాలను ఆస్కార్ రేంజ్లో ప్లాన్ చేస్తున్నారు. ఇక వచ్చే ఏడాది జరిగే ఆస్కార్ కోసం ఇప్పటి నుంచే సినిమాల ఎంపిక కోసం కసరత్తులు చేస్తున్నారు. ఇక ఇప్పటి వరకు 22 సినిమాలు అధికారిక ఎంట్రీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్. ఆ 22 సినిమాల్లో రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అవే బలగం, దసరా సినిమాలు. ఇక వీటితో పాటుగా ది కేరళ స్టోరీ, గదర్-2, రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని, జ్విగాటో, దీ స్టోరీ టెల్లర్ వంటి పలు సినిమాలు ఎంట్రీకి వెళ్లాయి. ప్రముఖ ఫిల్మ్ మేకర్ గిరీష్ కాసరవల్లి నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ చెన్నై వేదికగా ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను వీక్షిస్తోంది. బలగం, జ్విగాటో, విడుదలై-1 సినిమాల్లో ఒకటి ఆస్కార్ ఎంట్రీ సాధించే చాన్సులు అధికంగా ఉన్నాయని సమాచారం. మరి ఈ సారి ఆస్కార్కు భారత్ నుంచి ఏ సినిమాను పంపుతారో చూడాలి. ఇక ఈ మధ్యనే జవాన్ దర్శకుడు అట్లీ.. ఓ సందర్భంలో ఆస్కార్‌కు జవాన్ సినిమా కూడా నామినేషన్‌కు పంపే ఆలోచినలో ఉన్నామని చెప్పి ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయ్యాడు. కమర్షియల్ సినిమాను అకాడమీ అవార్డులకు పంపి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నెటి జన్లు గట్టిగానే ట్రోల్స్ చేశారు. ఇక రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని సినిమా కూడా ఏ విధంగా ఆలోచించి ఆస్కార్ ఎంట్రీకు రెడీ చేశారని పలువురు నెటీజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

## నితిన్ తమ్ముడులో ఈ బబ్లీ బ్యూటీ?

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. వాటిలో ఒకటి డైరెక్టర్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న తమ్ముడు. వకీల్ సాబ్ చిత్రంతో ఈ డైరెక్టర్‌కు సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. కథానాయికగా కాక మరో కీలక పాత్రలో వర్షా బొల్లమ్మ కీలక పాత్రలో నటిస్తుందని తాజా సమా చారం. ఆమె పాత్ర గురించి మేకర్స్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాంతార చిత్రం తో గుర్తింపు పొందిన సప్తమి గౌడ ఈ చిత్ర కథానాయికగా ఎంపికైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ దిల్ రాజు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.